
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 31, ఆగష్టు 2024 16 పేజీలు



## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న

# వరద నీరు

16లో...



నాగార్జునసాగర్ ప్రభాతవార్త

ఇన్ ఫ్లో : 3,29,203
క్యూసెక్కులుఔట్ ఫ్లో : 3,48,024
క్యూసె క్కులు పూర్తిస్థాయి నీటి మట్టం
885.00 అడుగులుప్రస్తుతం : 884.70
అడుగులు పూర్తిస్థాయి నీటి నిల్వ :
215.8070 టిఎంసిలు ప్రస్తుతం :
213.8800 టిఎంసిలు కుడి, ఎడమ

శ్రీశైలం జలాశయం 10 గేట్లు 10 అడుగుల మేర ఎత్తివేత

---

- నాలుగు నెలల పాటు పశుగణన
- ప్రత్యేక యాప్ రూపొందించిన అధికారులు
- సర్వేకు సిబ్బంది నియామకం
- యాప్‌లో అన్ని రకాల పశువుల వివరాలు నమోదు



## పశు గణనకు సిద్ధమవుతున్న

# యంత్రాంగం



ప్రభాతవార్త, సూర్యాపేట:

పశువుల పెంపకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్నాయి. ఈ మేరకు పలు పథకాలను ప్రవేశపెట్టి పశు సంపదను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి పశుసంపదపై ఆధారపడి ఉంది. అంతేకాకుండా పాల ఉత్పతితో పాటు ప్రజలకు కావలసిన నిత్యవసర అవసరాలు తీరాలంటే పశువుల సంతతిని పెంచాల్సి న అవసరం అదే క్రమంలో సంరక్షించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. పశువుల ద్వారా ప్రజలు ఎన్నో ప్రయోజనాలు పొందుతున్నారు. కొంతకాలంగా పశు సంపద తగ్గుతున్న నేపథ్యంలో పెంచేందుకు ప్రభుత్వము పలు కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుంది. ఈక్రమంలో డిజిటల్ పశుగణన చేసేందుకు యంత్రాంగము సిద్ధమవుతోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ ఒకటి నుంచి నాలుగు నెలల పాటు డిజిటల్ పశుగణన నిర్వహించనున్నారు. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో పశుసంవర్ధక శాఖ అధికారులు కార్యాచరణ రూపొందించారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి పశువుల లెక్కను తేల్చనున్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ కూడా ఇచ్చారు. వారు పశుగణన చేయనున్నారు. సెప్టెంబర్ ఒకటి నుంచి డిసెంబర్ 31 వరకు డిజిటల్ పశుగణన కొనసాగుతుంది. ఈ మేరకు ప్రత్యేక యాప్‌ను రూపొందించారు. యాప్‌లో పశువుల లెక్కలకు సంబంధించి వివరాలను నమోదు చేయనున్నారు. ప్రతి ఇంట్లో ఎన్ని పశువుల ఉన్నాయె నా

8లో...

---

## ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా

# తీర్చిదిద్దాం

2 లో..



రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, సివిల్ సప్లై శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

భువనగిరి ప్రభాతవార్త:

పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో, ఉమ్మడి జిల్లాలో సాగునీటి కాలువలను పూర్తి చేసి సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ, సివిల్ సప్లై శాఖల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భఉవనగరిలో జరిగిన భువనగిరి పార్లమెంటు నియోజక వర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనులపై ఆయన రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి హాజరయ్యారు. హెలిపాడ్ వద్ద మంత్రులకు ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసనమండలి సభ్యులు చింతపండు నవీన్ కుమార్, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జనగాం శాసనసభ్యులు పల్లా రాజశేఖర్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, నకిరేకల్ శాసనసభ్యులు

---

పరిశ్రమలో భారీగా ఆస్తినష్టం

## శ్రీపతి ల్యాబ్‌లో ఘోర..

# అగ్నిప్రమాదం

- ఒక్కసారిగా ప్రొడక్షన్ బ్లాక్ 2లో ఎగిసిపడిన మంటలు
- జాతీయ రహదారిపై అలుముకున్న దట్టమైన పొగలు



7లో...

చిట్యాలరూరల్, ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాం పల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన గల శ్రీపతి ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో పరిశ్రమకు తీవ్ర ఆస్తినష్టం జరగగా,ఎలాంటి ప్రాణ

---

## జోరుగా కల్తీ మద్యం

# విక్రయాలు



- బార్లను తలపిస్తున్న హోటల్స్, దాబాలు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు
- ఏది అసలిదో.. ఏది కల్తీదో..

భువనగిరి ప్రభాతవార్త:

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపుల్లో జోరుగా కల్తీ మద్యం విక్రయాలు సాగుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఏ పల్లెలో చూసిన బెల్ట్ షాపు దుకాణాలే దర్శనమిస్తున్నాయి. బార్లను తలపిస్తున్న తరహాలో గ్రామాల్లో కొనసాగుతున్న బెల్టు షాపుల్లో ఖరీదైన మద్యం సీసాల మూతలు తీసి ఇతర బ్రాండ్లకు సంబంధించిన మద్యం కలుపుతూ అనుమానాలు రాకుండా యధావిధిగా సీసీలకు మూతలు

2 లో..

# సాగునీటి వనరులను రప్పించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దాం

మొదటి పేజి తరువాయి

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, మున్సిపల్ కమీషనర్ పోతాంశెట్టి వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. అనంతరం అనాజిపురం శివారులోని బునాదిగాని కాలువను మంత్రి శాసనసభ్యులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భువనగిరి పార్లమెంట్ పరిధిలోని సాగునీటి పారుదల ప్రాజెక్టుల పనులను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్షా కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంటు పరిధిలో, అలాగే ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి సస్య శ్యామలం చేస్తానని హామీ ఇస్తున్నానని, అది నా ధర్మమని అనానరు. బునాదిగాని కాలువకు 269 కోట్లు, పిల్లాయిపల్లి కాలువకు 86 కోట్లు, ధర్మారెడ్డి కాల్వకు 133 కోట్లు అవసరమైన భూసేకరణను శాసనసభ్యులు పూర్తి చేయాలని కోరారు. గత పది ఏళ్లలో అనాలోచిత విధానాలతో లక్ష 80 కోట్లు ఖర్చు చేశారని, మన ప్రభుత్వం వచ్చాక పాత కొత్త కాలువల విభేదాలు లేకుండా అన్ని ప్రాజెక్టులను తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోనికి వచేచ విధంగా చేస్తామని అన్నారు. బునాదిగాని, పిల్లయిపల్లి, ధర్మారెడ్డి కాలువలకు ఖచ్చితమైన హామీ ఇస్తున్నామని, ఎన్ని నిధులైన మంజూరు చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు హైదరాబాద్ మూసి ప్రక్షాళన చేస్తామని అన్నారు. శాసనసభ్యులు భూసేకరణ వెంటనే చేస్తే ఒక సంవత్సరంలో పనులు పూర్తి చేయవచ్చని అన్నారు. దేవాదుల ప్రాజెక్టును ఈరోజు సమీక్షించడం జరిగిందని, భవిష్యత్తులో భువనగిరి ప్రాంతానికి దేవాదుల నుండి లక్షల ఎకరాలకు సాగునీళ్లు వస్తాయని, దేవాదుల ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రెండేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. మేడిగడ్డ కూలడం అతి పెద్ద దు:ఖపూరిత విషయమని, మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టుల పరిస్థితి భవిష్యత్తులో ప్రశ్నార్ధకంగా ఉందని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌లు, చెక్ డాములు పూర్తి చేస్తామని తెలియజేస్తూ చెరువులను







ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం వచ్చి 8 నెలలు పూర్తి అయ్యాయని, 16 సంవత్సరాల క్రితం సోనియాగాంధీ శంకుస్థాపన చేసిన దేవాదులకు నేడు వెళ్లడం జరిగిందని, 2026 మార్చి నాటికి దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి సోనియా గాంధీతో ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేయడం జరుగుతుందన్నారు. దాదాపు 6 లక్షల ఎకరాలకు నీరు వస్తుందని, 31 వేల కోట్ల రుణమాఫీలో భాగంగా 18 వేల కోట్లు ఇప్పటివరకే మాఫీ చేయడం జరిగిందని, మిగతా రూ.13వేల కోట్లు కూడా త్వరగా మాఫీ చేస్మాని, అవసరవమైతే ఇంకా 500 కోట్లు ఎక్కువైనా ఇస్తామని అన్నారు. గడిచిన ఉమ్మడి రాష్ట్రంలో 18 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు కట్టించడం జరిగిందని, రాబోయే 45 రోజులలోపు రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లకు నిర్మాణానికి ముగ్గుబోయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రభుత్వం మీది ప్రజల కోరికలను మన ముఖ్యమంత్రి నాయకత్వంలో పూర్తి చేస్తామని అన్నారు. ధరణి ప్రక్షాళన చేస్తామని, ల్యాండ్ రెవెన్యూ చట్టాన్ని దేశంలోనే రోల్ మోడల్‌గా చేస్తామని అన్నారు. ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. సాగునీటితో



ఆలేరు, భువనగిరి ప్రంతాలను అభివృద్ధి చేయాలని కోరారు. గత పది ఏళ్లలో ఏ ప్రాంతానికి కూడా నీళ్లు ఇవ్వలేదని, గంధమల్ల, బునాదిగాని కాలువ, దేవాదుల, టపాస్ పల్లి కాలువలు త్వరితగతిన పూర్తి చేయాలని, 54వేల ఎకరాలకు సాగు ఈనరు అందించే 1.4 టీఎంసీల నిలువ కలిగిన గంధమల్లను 575కోట్లతో, నవాబ్ పేట కాలువ 148 కోట్లతో పూర్తి చేయాలని, టపాస్ పల్లికి నీరు అందిస్తే రాజపేట సస్యశ్యామలం అవుతుందని, కొండపోచమ్మ సాగర్ ద్వారా ఇంకా 20 చెరువులు నింపే అవకాశం ఉందని, ఆ పనులు చేపట్టాలని, యాదగిరిగుట్ట గండి చెరువుకు కూడా నీరు ఇవ్వాలని కోరారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ మూడు కాలువలకు సంబంధించి చివరి వరకు కాలువలు పెంచితే దీర్ఘకాలం ఉపయోగకరంగా ఉంటాయని, భూసేకరణ జరిగితేనే ప్రాజెక్టులు ఫలిస్తాయని, అందుకోసం భూసేకరణకు శాసనసభ్యులు కలిసి కృషి చేయాలని కోరారు. శాసనమండలి సభ్యులు చింతపండు నవీన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రధానంగా గంధమల్ల





ప్రాజెక్టుకు నిధులు కేటాయించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఫ్లోరైడ్ ఇంకా ఉన్నదని నివేదికలు చెబుతున్నాయని, మూసి వ్యర్థాల జలాల వల్ల ప్రజలకు అనారోగ్యాలు, మానవాళికి ముప్పు వస్తున్నదని, గంగా ప్రక్షాళన టైపులో మూసి ప్రక్షాళన చేయాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు కోసం ప్రతి పాఠశలకు నిధులు కేటాయించాలని కోరారు. టపాస్ పల్లి రిజర్వాయర్ నుండి రాజాపేటకు కాలువ నిర్మాణం చేయాలని, మల్కాపూర్ కాలువను మానాపురం వరకు ఇవ్వాలని, ఆలేరుతోపాటు ఉమ్మడి నల్లగొండలో చెరువుల పూడిక తీయాలని, అదనంగా నిధులు మంజూరు చేయాలని, పనులు శీఘ్రంగా ప్రారంభించి త్వరితగతిన ముగించాలని కోరారు. అనంతరం పలువురు శాసనసభ్యులు మాట్లాడుతూ.. బునాదిగాని కాలువ పనులకు 269 కోట్లు కేటయించినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అసిఫ్ నహార్ కాలువు 5 కోట్లు కేటాయించాలి, ఎస్ఆర్ఎస్పీ కాలువ వదిలి చెరువులు నింపాలని, కేతిరెడ్డి ప్రాజెక్ట్ కాలువ తీస్తే 8 గ్రామాలలోల 30 వేల ఎకరాలకు సాగునీరు వస్తంది. అమ్మనబోలు నుండి చిత్తలూరు వరకు 5 చెక్ డ్యాములు ఏర్పాటు చేస్తే దాదాపు లక్ష ఎకరాలు సాగులోకి వస్తుంది. రుద్రమ చెరువును రిజర్వాయర్ చేయాల, శాలిగౌరారం, మాదారం, ఇటికిలపాడు ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలి, ఎస్సార్ ఎస్పి 27 కిలోమీటర్ల లౌనింగ్ కూడా పూర్తి చేయాల్సి ఉంది. రైతు క్షేమం కోరే ప్రభుత్వానికి అండగా రైతుల నుండి భూసేకరణకు శాసనసభ్యులమంతా కృషి చేస్తామని అన్నారు.

## జోరుగా కల్తి మద్యం విక్రయాలు

మొదటి పేజి తరువాయి

వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా చీప్ లిక్కర్ మద్యాన్ని ఖరీదైన బ్రాండ్లను కలిగిన మద్యం సీసాలో ఒకవైపు మద్యాన్ని కల్తీ చేయడంతో పాటు మరోవైపు బాటిల్‌కు ఎంఆర్‌పీ రేట్లను అధిగమించి రూ.వంద నుంచి 150 వరకు మధ్యం ప్రియుల నుంచి దోచుకుంటున్నారు. గ్రామాల్లో గల్లి గల్లిలో నిర్వహిస్తున్న బెల్టు షాపుల్లో అమ్మే మద్యంలో ఏది అసలిదో, ఏది కల్తీ కలుస్తుందో తెలియకుండా బెల్ట్ షాప్ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకుంటూనే మద్యం ప్రియులకు అంటగడుతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. వైన్ షాప్ నిర్వాహకుల కను సన్నల్లో గ్రామాల్లో కొనసాగుతున్న బెల్ట్ షాప్ నిర్వాహకులు అమాయక ప్రజలను నిలువను దోచుకోవడమే కాకుండా కల్తీ మద్యాన్ని అంటగడుతున్నారన్న ఆరోపణలపై కొరడా జలపించాల్సిన ఎక్సైజ్ శాఖ మామూళ్ల మత్తులో జోగుతుందే తప్ప గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అడపాదడపగా బెల్ట్ షాపులపై దాడులు చేస్తూ బెల్ట్ షాపుల నుంచి స్వాధీనం చేసుకున్న మద్యాన్ని మర్నాడే ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లకు కొంతమంది సిబ్బంది పిలిపించుకొని దర్జాగా తీసుకొచ్చిన మద్యంను వారి చేతుల్లో పెడుతుండడంతో బెల్ట్ షాపులు మూడు పువ్వులు ఆరు కాయలుగా గ్రామాల్లో కొనసాగుతున్నాయి. ఇటు మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పొడవడంతో పటు కల్తీ మధ్య అంటగడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న బెల్ట్ షాపులపై ఉక్కు పాదం మోపాల్సిన ఎక్సైజ్ అధికారులు కొంతమంది వైన్ షాప్ నిర్వాహకుల నుంచి నెలవారి మామూలు తీసుకుంటుండడం వల్లనే బెల్ట్ షపుల నిర్వహకుల ఆగడాలపై కళ్లెం వేయలేకపోతున్నారు. వాస్తవంగా ప్రతి 15 రోజులకు ఒకసారి వైన్ షాపుల్లోకి దిగుమతి అయిన మద్యం సీసాల నుంచి శాంపిల్స్‌గా కొంత మద్యాన్ని తీసుకెళ్లి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌లకు పంపిస్తున్న ఎక్సైజ్ శాఖ అదే బెల్ట్ షాపుల్లో జోరుగా కల్తి మదనయం విక్రయాలు సాగుతున్న దృష్టి సారించకపోవడం వెన్న ఉన్న అంతర్యం ఏమిటని పలువురు నిశితంగా ప్రశ్నిస్తున్నారు. జిల్లా పరిధిలోని ప్రధాన పట్టణ కేంద్రాల్లో కొనసాగుతునన హోటల్లు, దాబాల్లో బార్లను తలపించేలా మద్యం విక్రయాలను సాగిస్తున్న కనీసం ఏనాడు దాడులు నిర్వహించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే నిర్వాహకులపై చర్యలు తీసుకున్న పాపాన పోయే నాథుడే లేకుండా పోవడం విశేషం. జిల్లాలో ప్రధానంగా అడ్డగూడూరు, మోత్కూరు, వలిగొండ, రామన్నపేట, ఆలేరు, మోటకొండూరు మండల పరిధిలోని గ్రామాల్లో బెల్ట్ షాపులు కిరాణా షాపుల్లో పుట్టగొడుగుల పుట్టుకొస్తూనే ఉన్నాయి. వలిగొండ మండల పరిధిలోని ఒక పుణ్యక్షేత్రం సమీపంలో కొనసాగుతున్న బెల్ట్ షాపుల్లో పెద్ద ఎత్తున కల్తీ మద్యం విక్రయాలు సాగుతున్నాయన్నా ఆరోపణలు లేకపోలేదు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లకు సమీపంలోని కొన్ని వైన్ షాపుల నుంచి ఎమ్మార్పీ రేట్లు అధిగమించి బెల్ట్ షాపులకు మధ్యనే అందగడుతున్న ఎక్సైజ్ శాఖ సిబ్బంది మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తుందని సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన ఓపెన్ జిమ్

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 30 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని గాంధీపార్క్ వద్ద మున్సిపాల్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రాంతం రాత్రివేళ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిం దని పలువురు పట్టణ ప్రజలు, మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో కొంత మంది ఇక్కడ ఇష్టం వచ్చినట్లు్గా మద్యం సేవించి బీరు, విస్కి సీసాలను పగుల గొట్టి తాము మందు వెంట తెచు ్చకున్న తినుబండారాల కాయితాలు, కవర్లు, తినిపారేసిన ఎముకల ముక్కలు ఇష్టం వచ్చినట్లుగా వదిలి వెళుతున్నారని స్థాని కులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల జిమ్ పరిసర ప్రాంతాలు దుర్వాసన రావడంతోపాటు జిమ్ చేసేందుకు వచ్చే వారికి గాజు ముక్కలు గుచ్చుకొని గాయా లపాలవుతున్నట్లు ఆరోపిస్తున్నారు. అంతేగాకుండా జిమ్ పరిసర ప్రాంతాలలో ముళ్ల చెట్లు, పిచ్చి మొక ్కలు పెరిగి పాములు, తేళ్లు తిరుగుతున్నట్లుగా వారు తెలుపుతున్నారు. అధికారులు ఈ విషయంలో చొరవ తీసుకొని జిమ్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడంతోపాటు అసాంఘిక కార్యక్రమాలను నిర్వహించే వారిపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## స్వచ్ఛభారత్ నిర్వహణ పరిశీలన

నూతనకల్,30ఆగస్ట్,ప్రభాతవార్త:



ఉపాధిహామీ పథకం గ్రామ పంచాయతీ నిధులతో గ్రామాలలో నిర్వ హిస్తున్న చెత్త సేకరణ,పారిశుధ్య నిర్వహణ చేయాలని ప్రత్యేక అధికారిణి, నూతనకల్ ఎంపిడివో సునీత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్న నేల,మామిళ్ల మడవ గ్రామాలలో పారిశుధ్య పనులను పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ శ్రీరాములు,వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ఉమా అశోక్,సిబ్బంది పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుధ్యం

### -ముదురుతున్న డెంగ్యూ జ్వరాలు

తుంగతుర్తి, ఆగష్టు 30 ప్రభాతవార్త:



పల్లెల్లో పారిశుధ్యం పట్టించుకొనే నాధుడే లేడని..అధికారుల పాలన వచ్చిన తరువాత గ్రామాల్లో చెత్త సేకరణ పూర్తిగా బందు అయిం దని, నిధులు లేనందున ట్రాక్టర్ నడపలేక పోతు న్నామని గ్రామస్థాయి అధికారులు చెప్పు తున్నారని, పేరుకపోవయిన చెత్తతో వాన ముసుర్లు పడి దోమలు విపరీతంగా పుట్టుకొస్తున్నందున డెంగ్యూ జ్వరాలు, వైరల్ జ్వరాల భారీన పడి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడికి గురవు తున్నారని, ప్రభుత్వ దావాఖానాలో డెంగ్యూ జ్వరాలకు తగిన చికిత్స అందడం లేదని, డెంగ్యూ, వైరల్ జ్వరాల నివారణపై ప్రభుత్వం శ్రద్ధ వహించి ప్రజలను ఆదుకోవాలని, ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యం అందే విధంగా సంబంధిత మెడిసిన్, డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత ్వం చర్యలు చేపట్టాలని, స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ అది.కారులతో రివ్యూ ్య చేసి డెంగ్యూ, వైరల్ జ్వరాలను అరికట్టే విధంగా ఆదేశాలు ఇవ్వాలని అన్నారు.

## లింగోజిగూడెం ఉన్నత పాఠశాలకు డ్రాయింగ్ స్టాండ్ బహూకరణ

చౌటుప్పల్, ఆగస్టు 30 ప్రభాతవార్త



జ‌ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం తనవంతు కృషి చేస్తానని జనసేన మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి అన్నారు. మండలంలోని లింగోజిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలకు సమకూర్చిన డ్రాయింగ్ స్టాండ్ అందజేశారు. పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి వెంకట్ ఏపి డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ చిత్రాన్ని గీయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అతడిని ప్రోత్సహించడం కోసం సమకూర్చిన రూ.5 వేల నగదును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, జనసేన పట్టణ అధ్యక్షులు తోర్పునూరి లింగస్వామి, పెద్దగోని లింగస్వామి, బత్తిని గణేష్, బండారు అంజి, పర్నె కృష్ణారెడ్డి, నన్నూరి శివారెడ్డి, సారా శేఖర్, తోర్పునూరి రంజిత్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డివిఎస్ నిధులతో అంగన్‌వాడి భవన నిర్మాణం


చౌటుప్పల్, ఆగస్టు 30 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో దివీస్ యాజమాన్యం రూ.9.11 లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడి భవనం, ప్రహరిగోడ నిర్మాణ పనులను శుక్రవారం గ్రామ ప్రత్యేక అధికారి పి.దీప, కార్యదర్శి టి.సురేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ కె.మాధవి, సిహెచ్.మంజుల, మాజీ సర్పంచులు బక్క స్వప్న శ్రీనాథ్, తిగుళ్ల పెంటయ్య, నర్సింహారెడ్డి, కారోబార్ శంకర్, దివీస్ అధికారులు బి.గోపి, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## ఏజీఆర్ సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు త్రాగునీటి ట్యాంకు ఏర్పాటు

బీబీనగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం బట్టుగూడెంలోని దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తులకు త్రాగునీటి సౌకర్యం కోసం గ్రామానికి చెందిన ఏజీఆర్ సంస్థ యజమాని అంబటి సంతోష్‌రెడ్డి తన సొంత నిధులతో పైపులైన్ వేయించి ట్యాంకును ఏర్పాటు చేశారు. శుక్రవారం గ్రామస్తులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం నర్సింహా, ముక్కర పురుషోత్తంరెడ్డి, ఆలయ నిర్వాహకులు తదితరులున్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదును జయప్రదం చేయండి : దాసరి మల్లేశం

బీబీనగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త

కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి బిజెపి సభ్యత్వ నమోదును జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల ఏలశం అన్నారు. శుక్రవారం బిజెపి సభ్యత్వ నమోదుపై మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదుపై పార్టీ శ్రేణులకు దిశా, నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు కానుల శ్రీకాంత్‌గౌడ్, ముష్కె సుధాకర్‌రెడ్డి, కడెం పాండు, జగన్మోహన్‌రెడ్డి, బోయినపల్లి గోపాల్‌రెడ్డి, రాంపల్లి రేణుక, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి రామచందర్, బిట్ల రవి, పాదం గణేష్, బీర్ల ఐలయ్య, ధరావత్ రాజు, బాలు నాయక్, బచ్చు నాయక్, కాసగోని వంశీ, ప్రవీణ్‌గౌడ్, బూత్ అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నీటి సంపులో పడి బాలుడు మృతి

కొండమల్లేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:



స్నేహితులతో కలిసి ఆడుకుంటున్న క్రమంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న నీటి సంపులో పడి ఓ బాలుడు మృతి చెందిన ఘటన గురువారం రాత్రి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. చుట్టు పక్కల వారు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లాకు చెందిన చాకలి వీరస్వామి ఉమ దంపతులు బ్రతుకు దెరువు కోసం మూడేళ్ల క్రితం మండల కేంద్రానికి వచ్చి మేస్త్రీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఈశ్వర్(6) ఉన్నారు. ఈక్రమంలో గురువారం రాత్రి స్థానిక పాతూరులో గల ఆంజనేయ స్వామి ఆలయంలో సమీపంలో ఈశ్వర్ తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. గమనించిన చిన్నారులు చుట్టు పక్కల వారికి తెలపడంతో వారు వెంటనే వచ్చి బాలుడిని సంపు నుంచి బయటకు తీశారు. చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తమకు ఉ‌ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రాంమూర్తి తెలిపారు.

## వ్యక్తి మృతదేహం లభ్యం

మునగాల ప్రభాతవార్త:



మునగాల కేంద్రంలో సాగర్ హెడ్ రెగ్యులేటర్ వద్ద ప్రమాదవశాత్తు కాల్ జారిపడిన వ్యక్తి మృతదేహం నడిగూడెం మండలం చాకిరాల వద్ద లభ్యమైనట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదవశాత్తు గొట్టిముకనకల గోపాల్ రెడ్డి(40) తన స్వగ్రహం ఆత్మకూరు మండలానికి వెళ్లి వస్తుండగా మండల కేంద్రంలో కాలువ వద్ద కాల్ చేతులు కడుక్కునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునగడంతో నీటి ప్రవాహం కొట్టుకుపోయిన వ్యక్తి శవం లభ్యమైనట్లు చెప్పారు. మృతుని భార్య సరస్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

## స్విమ్మింగ్‌కు ఎడమకాల్వలోకి దిగిన మహిళ

### నీటి ప్రవాహానికి కొట్టుకపోతుండగా రక్షించిన స్థానికులు





**మిర్యాలగూడ, అగస్టు 30 ప్రభాతవార్త** నాగార్జునసాగర్ ఎడమకాల్వలోకి స్విమ్మింగ్ చేసేందుకు దిగి..నీటి ప్రవాహవేగానికి స్విమ్మింగ్ చేయలేక కొట్టుక పోతున్న ఓ మహిళను స్థానికులు రక్షించారు. ఈ సంఘటన శుక్రవారం వేములపల్లి మండలకేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.ఏపి నుండిహైద్రాబాద్‌కు ఓ మహిళ తన కుటుంబంతో బయలుదేరింది. ఈ క్రమంలో వేములపల్లి మండలకేంద్రం వద్ద నాగార్జునసాగర్ ఎడమకాల్వలోకి స్విమ్మింగ్‌కు దిగింది. అమె దిగిన ప్రాంతం నుండి సుమారు 200 మీటర్ల ప్రవాహంలో కొట్టుకపోగా..స్థానికులు సుమారు 40 నిమిషాల పాటు శ్రమించి అమెను రక్షించారు. తాడు సహాయంతో పాటు ఈతగాళ్లు ఒడ్డుకు చేర్చడంతో బాధిత కుటుంబం ఊపిరి పీల్చుకుంది. సదరు మహిళను రక్షించిన తీరుపై ఈతగాళ్లను స్థానికులు అభినందించారు.

## పాము కాటుకు గుర్రై ఎద్దు మృతి

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం మల్లారెడ్డి గూడెంకు చెందిన కుర్రీ బుచ్చయ్యకు చెందిన వ్యవసాయ బావి వద్ద పాము కాటుకు గురైన ఎద్దు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పేదరికంలో మగ్గుతున్న రైతుకు ఎద్దు మృతి వల్ల తీవ్రంగా నష్టపోయాడని, ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు.

## వ్యక్తి ఆత్మహత్య

చింతపల్లి,30ఆగస్ట్,ప్రభాతవార్త:



మానసిక స్థితి సరిగ్గా లేక వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన చింతపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.దీనికి సంబంధించి చింతపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి గ్రామానికి చెందిన పాలకుర్ల ఆంజనేయులు అనే వ్యక్తి హైద్రాబాద్‌లోని గోషామహల్ ట్రైనింగ్ సెంటర్‌లో కానిస్టేబుల్‌గా శిక్షణ పొందుతున్నాడు. సెలవుల్లో భాగంగా ఈ నెల 25వ తేదీనహైద్రాబాద్‌నుండి తన సొంత గ్రామమైన చింతపల్లికి వచ్చారు. ఈ నెల 28న వ్యవసాయ బావి వద్దకు వెళ్లి స్నానం చేసి వస్తానని చెప్పి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా ఆంజనేయులు పురుగులమందు సేవించి ఉండటంతో చికిత్స నిమిత్తం మాల్‌లోని పీపుల్స్ ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం నిమిత్తం హైద్రాబాద్ బంజారాహిల్స్ కేర్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ ఆంజనేయులు శుక్రవారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా గత కొన్ని రోజులుగా ఆంజనేయులు మానసిక స్థితి సరిగా లేనందున, చనిపోతానని కుటుంబ సభ్యులతో అంటుండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు.మానసిక స్థితి సరిగ్గా ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుని తండ్రి పాలకూర సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాదయ్య పేర్కొన్నారు.

## పట్టణ కేంద్రంలో విస్తరిస్తున్న సేవలు, సదుపాయాలు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త** హైద్రాబాదు విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న నార్కట్‌పల్లి మే.ర్ గ్రామ పంచాయితీలో పట్టణాలకు ధీటుగా అన్ని వసతులు, సౌకర్యాలు ఏర్పడడం హర్ష ణీయమని నార్కట్‌పల్లి మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ అన్నారు.పట్టణ కేంద్రం లో నూతనంగా ఏర్పాటు చేసిన సంధ్య డయాగ్నస్టిక్స్ సెంటర్ ను ఆయన ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు నాణ్యమైన సేవలందించి అందరి మన్ననలను పొందాలని అన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్‌లు పెంచేందుకు కృషి చేయాలి

-కోదాడకు రీజినల్ సెంటర్ ఏర్పాటుకు కృషి

కోదాడ ప్రభాతవార్త:

తెలంగాణ వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌లలో అడ్మిషన్లు పెంచేందుకు కోఆర్డినేటర్లు, కౌన్సిలర్లు కృషి చేయాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ బానోతు ధర్మానాయక్ అన్నారు. శుక్రవారం కోదాడ కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలో ఉన్న ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను పరిశీలించి ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్.అంబేదకర్ ఓపెన్ యూనివర్సిటీ నాక్ ఏ గ్రేడ్ సాధించిందని తెలిపారు. అతి తక్కువ ఫీజుతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెనన యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం యూనివర్సిటీ కల్పిస్తుందని అన్నారు. చదువు మధ్యలో మానేసిన వారికి రెగ్యులర్‌గా కళాశాలకు వెళ్లి చదువుకోలేని వారికి మంచి విద్యా అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. యూనివర్సిటీలో ఇటీవల కొత్త ఉపాధి అవకాశాలు కల్పించే కొత్త కోర్సులను ప్రారంభించినట్లు తెలిపారు. దూరవిద్య ద్వారా చదివిన ఎంతోమంది మంచి ఉద్యోగ అవకాశాలు సాధించారని తెలిపారు. దూరవిద్య ద్వారా పీజీ చేసి సెట్ నెట్ పీహెచ్‌డీలు



సాధించిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నారన్నారు. కోదాడకు త్వరలో రీజనల్ స్టడీ సెంటర్‌ను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, డాక్టర్ ఈ.సునీత, కోఆర్డినేటర్ జి.సైదులు, జాక్తో సురేష్, అధ్యాపకులు నిర్మల కుమారి, ఎస్ఎంఆర్‌ఫ్, టీ.రాజా, కే.సైదులు, వెంకటేశ్వర రెడ్డి, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెరటి తోటలు సాగు చేసుకోవాలి

నడిగూడెం, ఆగస్టు 30, ప్రభాతవార్త:



ప్రతి ఇంటి ఆవరణలో ప్రతి ఒక్కరూ పెరటి తోటలు సాగు చేపట్టాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మెలుగూరి గోపయ్య కోరారు. శుక్రవారం మండల పరిధిలోని సిరిపురంలో 30 మంది సేనంరదియ వ్యవసాయంపై శిక్షణ పొందిన పొదుపు సంఘాల సభ్యులకు కరివిరాలకు చెందిన సామాజిక కార్యకర్త గుమ్మడిదల శివ ఆర్థిక సహకారంతో కూరగాయల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంటి ఆవరణలో ఇంటి పంటను ఎలాంటి రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా కూరగాయలు సాగు చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో దొంతగాని పుల్లమ్మ, కలమ్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## అనసూర్యమ్మ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

మునగాల ప్రభాతవార్త:



నమ్మిన సిద్ధాంతం కోసం తన వృద్ధి శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టుగా బ్రతికిన కామ్రేడ్ ముదిరెడ్డి అనసూయమ్మ మరణం సీపీఎం పార్టీకి తీరని లోటని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. శుక్రవారం మునగాల మండలం నర్సింలగూడెం గ్రామంలో జరిగిన ముదిరెడ్డి అనసూర్యమ్మ దశదిన కార్యక్రమం సందర్భంగా ఆయన హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, మిట్టగడుపుల ముత్యాలు, సీపీఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య పాల్గొన్నారు.

## బిజెపితోనే ప్రజలకు మేలు


కట్టంగూర్, ఆగస్టు 30,ప్రభాతవార్త



దేశ ప్రజలకు భారతీయ జనతాపార్టీతోనే అన్నిరకాలుగా రక్షణతోపాటు మేలు చేకూరుతుందని బిజెపి సభ్యత్వ నమోదు మండల ఇన్‌చార్జి ఎల్ల రమేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన మండల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. బిజెపికి తెలంగాణలో మంచి ఆదరణ లభిస్తోందని, గత ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇష్టారాజ్యంగా హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, నేడు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. మండలంలో సభ్యత్వ నమోదును పకడ్బందీగా చేయాలని, నాయకులు,కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కేంద్రం అమలు చేస్తున్న పథకాలను గురించి వివరించి సభ్యత్వ నమోదును సకాలంలో పూర్తి చేయాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న,కిసాన్ మోచ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిగుంట్ల సాయన్న,సీనియర్ నాయకులు పాదురు వెంకటరెడ్డి,ఒరుగంటి హరిబాబు,మండల కార్యదర్శి నీలం నాగరాజు, మండల యువమోర్చా అధ్యక్షులు బత్తిని నాగరాజు, బూత్ అధ్యక్షులు పెద్ది సతీష్, అంతటి రాజు, సీనియర్ నాయకురాలు అంతటి ఎల్లమ్మ పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారికి క్షీరాభిషేకం

చిట్యాల,ఆగస్టు 30,ప్రభాతవార్త



చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రావణమాసం నాలుగవ శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి 108 లీటర్ల ఆవుపాలతో క్షీరాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులుగౌడ్ మాధవి దంపతులు, కమిటీ సభ్యులు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, రుద్రారపు లింగయ్య, వనమా నిఖిల్‌కుమార్ ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి క్షీరాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో జరిగిన పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు పందిరి గీత రమేష్, బెల్లి సత్తయ్య,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరటుపల్లి హనుమంతు,దూడల అశోక్‌గౌడ్, పైళ్ల వెంకట్‌రెడ్డి, వల్లాల చంద్రయ్య,పంతంగి రమకాంత్, కంభంపాటి నరసింహ,ఎల్ల సతీష్, పల్లె నరేందర్, రవి, పంతంగి లలిత,పందిరి అరుణ,రుద్రారపు జ్యోతి, శివకోటి శ్రీలక్ష్మి, బోనాల పద్మ, శీలా అనిత, నాంపల్లి శారద, యామిని పాల్గొన్నారు.

కోదాడ



వార్త

## నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలి

నడిగూడెం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోదినంగా, రాష్ట్ర, జిల్లా స్థాయిలో చేసే నిరసన కార్యక్రమాలలో పాల్గొంటూ భాగస్వామ్యం అవుతామని, తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుణగంటి వెంకటేశ్వర్లు, గుండగాని శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీనివాస్, మల్లెపల్లి పూర్ణ చందర్ తెలిపారు. తెలంగాణ ఉద్యోగులు, అధ్యాపకులు, ఉపాధ్యయులు, కార్మికులు, పెన్షనర్లు, హక్కుల కొరకు టీఎన్‌జీఓ అండ్ టీజీఓ ఆధ్వర్యంలో ఏర్పడిన తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికుల, పెన్షనర్స్, సంఘాలతో ఏర్పడిన జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈజేఏసీ)లో టీజీజేఎల్ఏ 475 భాగస్వామ్యం కావడం జరిగిందని తెలుపుతూ, టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే సెప్టెంబర్ 1న నిరసన కార్యక్రమంలో తమ సంఘ సభ్యులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని తెలుపుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్, యుపిఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## ఫీవర్ సర్వే పరిశీలన

నడిగూడెం, ఆగస్టు 30, ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులను అరికట్ట వచ్చని ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్ అన్నారు. నడిగూడెంలోని వేణుగోపాలపురంలోని ఫీవర్ సర్వేని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా, పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫీవర్ సర్వేను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ సుదర్శన్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎం శైలజ, త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశాలు పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణ

నడిగూడెం, ఆగస్టు 30, ప్రభాతవార్త:



రుణమాఫీలో భాగంగా మండలంలోని కరివిరాల రైతు వేదికను కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్లయ్య శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ వ్యవసాయ అధికారి దేవ వరప్రసాద్, ఏఈఓలు రేణుక, ఉప్పయ్య తదితరులు పాల్గొన్నారు. రైతులు రుణమాఫీ విషయంలో అధైర్య పడవద్దని, ఆధార్‌లో తప్పులు సవరణ, అనంతరం రైతుల నుండి సేకరించిన దరఖాస్తులను, పై అధికారులకు రోజువారి డేటా పంపిస్తున్నట్లు ఏడీఏ తెలిపారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*నల్లగొండ 30 (ప్రభాతవార్త)*

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ అన్నారు. శుక్రవారం నల్గొండ మండల బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్షుడు బోగరి అనిల్‌కుమార్ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ నల్లగొండ మండలంలోని అధిక సంఖ్యలో బిజెపి సభ్యత్వానికి నల్లగొండ మండల నాయకులందరు కృషి చేయాలని తద్వారా రానున్న స్థానిక ఎన్నికలలో అధిక స్థానాలలో సర్పంచ్ వార్డు మెంబర్లు గెలవడానికి అవకాశం ఉంటుందని కార్యకర్తలు అందరు సమిష్టి కృషితో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి బూతులో 200 సభ్యత్వానికి తగ్గకుండా చేసి నల్లగొండ జిల్లాలో నల్లగొండ మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు కొత్తపెల్లి ప్రమోద్, చామకూరి మహేష్, మండల సభ్యత్వ కన్వీనర్ పసప సురేష్, మండల ఉపాధ్యక్షులు రేగట్టె రూక్ష్మ గౌడ్, మండల కార్యదర్శులు చింతపల్లి వెంకన్న, మేకల అనిల్, నారబోయిన మల్లేష్, మాజీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కొత్తపల్లి



వినోద్, మాజీ వార్డు మెంబర్ కస్పరాజు ధర్మయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పోతేపాక శంకర్, ఒబిసి మోర్చా మండల అధ్యక్షుడు జక్కల శంకర్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు సాదక్, భూత్ అధ్యక్షులు ఉప్పునూతల శ్రీహరి, సుంకరబోయిన లింగస్వామి, అంతటి శ్రీకాంత్, నవీన్, రాంరెడ్డి, చిలుకల అనిల్, జానయ్య యాదవ్, నరేష్, వెంకటరెడ్డి, వెంకన్న, సురిగి వెంకటరెడ్డి, మండల సీనియర్ నాయకులు విజయ్, సురేష్, శరత్, సంజీవ, రాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*నల్లగొండ 30 (ప్రభాతవార్త)*



నల్గొండ మండలం పెద్దసూరారం గ్రామానికి చెందిన బండారి పద్మకు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసూరారం గ్రామశాఖ అధ్యక్షుడు పిల్లి యాదగిరి యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి, ప్రవీణ్, పురుషోత్తం, వెంకన్న, రాంబాబు, క్రాంతి, భాను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి






**సెప్టెంబర్ 1 నాటికి ఓటరు జాబితా మెర్జింగ్, మ్యాపింగ్ పూర్తి చేయాలి**
**మున్సిపాలిటీలు, గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు తీవ్రతరం చేయాలి**
**వచ్చే మంగళవారం నుండి శానిటేషన్ ప్లాంటేషన్‌పై ఆడిట్ నిర్వహణ**
**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** అన్ని మున్సిపాలిటీలు, మండలాల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని వచ్చే వారం నాటికి ప్రతి మున్సిపల్ కమిషనర్ కనీసం 50 దరఖాస్తులైన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ అంశాలపై జిల్లా మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరుకాని దేవరకొండ మున్సిపల్ కమిషనర్, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్, టిపిఓ ఇంజనీర్ రెవిన్ ఇన్స్పెక్టర్లకు మెమో జారీ చేయాలని ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీలు, మండలాల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు ఎల్ఆర్ఎస్ బృందాలతో సమన్వయం చేసుకొని ఎక్కువ దరఖాస్తులు పరిష్కరించేలా చూడాలని చెప్పారు. ఓటరు జాబితా మెర్జింగ్, మ్యాపింగ్ లపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ ఆర్డీఓలతో సమన్వయం చేసుకొని సెప్టెంబర్ ఒకటి నాటికి టి.పోల్ పోర్టల్‌లో మెర్జింగ్,మ్యాపింగ్ పూర్తి చేయాలని సెప్టెంబర్ మూడవ తేది నాటికి మాన్యువల్ పరిశీలన సైతం పూర్తి చేయాలని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు జాబితాలో ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎంతమంది ఓటర్లు ఉనారు,ఏ హ్యాబిటేషన్ గ్రామపంచాయతీ కిందికి వస్తుందో అలాంటి వివరాలను తయారు చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 9 నుండి ఇప్పటి వరకు ఓటరు జాబితాలో తొలగింపులు, చేర్పుల వివరాలు సేకరించాలన్నారు. సెప్టెంబర్ 4 నుండి పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరుగుతుందని నాలుగు నుండి పది వరకు ఎంపిడిఓలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉన్నది లేనిది తనిఖీ చేయాలన్నారు. సెప్టెంబర్ 15 నాటికి ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను తనకు పంపించాల్సిందిగా ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా జిల్లాలో ఇంకా వైరల్ ఫీవర్‌తో పాటు డెంగ్యూ వంటి కేసులు నమోదు అవుతున్నాయని మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు వైరల్ ఫీవర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పారిశుద్ధ్యంలో భాగంగా అన్ని గ్రామాలు మున్సిపాలిటీలలో గడ్డి మొక్కలు తొలగించే యంత్రాలు, ఫాగింగ్ మిషన్లను తప్పనిసరిగా కొనుగోలు చేయాలని గ్రామంలో ఎక్కడ పిచ్చి మొక్కలు కనిపించరాదని దోమల నివారణకు ఫాగింగ్ విస్తృతంగా నిర్వహించాలని తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని శానిటేషన్‌ను సక్రమంగా నిర్వహించాలని ప్రజలు తప్పనిసరిగా దోమ తెరలు వాడేలా చూడాలని అవసరమైతే ఆశా, అంగన్‌వాడీల ద్వారా ఇల్లిల్లు తిరిగి దోమ తెరలు వాడుతున్నది లేనిది నిర్ధారించుకోవాలని చెప్పారు. రానున్న మూడు నెలల పాటు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు వారి పరిధిలో జ్వర సర్వేను మరోసారి నిర్వహించాలని శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని ఫాగింగ్‌తో పాటు స్ప్రేయింగ్ అలాగే మొక్కలు తొలగించే కార్యక్రమాన్ని తీవ్రతరం చేయాలని ఆదేశించారు. వైద్యాధికారులు గ్రామాలు తిరిగి జ్వరాలతో బాధపడుతున్న వారిని పరీక్షించడమే కాకుండా ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చైతన్యం చేయాలని ఈ విషయమై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. వచ్చే మంగళవారం నుండి జిల్లా వ్యాప్తంగా శానిటేషన్, ప్లాంటేషన్‌పై ఆడిట్ బృందాలు గ్రామాలు, మున్సిపాలిటీలలో పరిశీలన జరపనున్నాయని ఈ పరిశీలనలో ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపం కనపడిన, మొక్కలు లేనట్లు తేలిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటివరకు వన మహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమం 99 శాతం పూర్తయిందని అన్ని సంస్థలు పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలలో నాటిన మొక్కలన్నింటిని పరిశీలించడం జరుగుతుందని ఏ ఒక్క అధికారి మొక్కల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని అవసరమైతే మొక్కలు లేని చోట సంబంధిత అధికారుల నుండి రికవరీ చేస్తామని హెచ్చరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, జడ్పి సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయితో పాటు ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఇరిగేషన్, ఇల్లు తదితరులు హాజరయ్యారు.

## పట్టణ అధ్యక్ష పదవికి నాగిరెడ్డి రాజీనామా

**పార్టీలోనే కొనసాగుతా**



**నల్లగొండ 30 ప్రభాతవార్త** బిజెపి పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతున్న 11వ వార్డుకు చెందిన కంకణాల నాగిరెడ్డి శుక్రవారం తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డికి అందజేశారు. తన అమ్మగారైన 11వ వార్డు కౌన్సిలర్ కంకణాల లక్ష్మమ్మ అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా పార్టీకి సమయం కేటాయించలేక పార్టీని సమర్థవంతంగా నడిపించడం వీలు పడడం లేదని రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. అధ్యక్ష పదవికి సరైన న్యాయం చేయలేక పోవుతున్నానని తెలిపారు. దీంతో నా వ్యక్తిగత కారణాల దృష్ట్యా నేను పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. నా పట్టణ అధ్యక్ష పదవి రాజీనామాను తక్షణం ఆమోదించాలని వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ చాలాకాలం నుండి పార్టీనే నమ్ముకొని బిజెపిలో కొనసాగానని ఇతర పార్టీ నాయకులు రమ్మన్నా వెళ్లకుండా పార్టీ కోసం నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీలో కొనసాగానని పేర్కొన్నారు. చాలా విషయాలలో పార్టీలోని కొందరు ముఖ్యమైన నాయకులు అవమానించిన కూడా పార్టీలోనే కొనసాగుతానని తెలిపారు.

## డిండిలో స్కూల్ గేమ్స్ ప్రారంభం

**డిండి,ఆగస్టు 30,ప్రభాతవార్త** డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో వివిధ పోటీలలో సెలక్షన్స్ నిర్వహించి, డివిజన్ స్థాయికి పంపుతున్నట్లు, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను కలిగిస్తుందన్నారు. వాలీబాల్, కోకో ,కబడ్డీ,క్రీడాంశాలలో సెలక్షన్స్ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. స్థానిక పాఠశాలలైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిండి క్రీడాకారులు మోడల్ పాఠశాల క్రీడాకారులు, ఆర్సిఆర్సి పాఠశాల క్రీడాకారులు,కస్తూర్బా పాఠశాల నుండి, జిల్లా పరిషత్ హై స్కూల్ చెరుకుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కామేపల్లి, జిల్లా పరిషత్ హై స్కూల్ గోనబోయినపల్లి, జిల్లా పరిషత్ హై స్కూల్ కందుకూర్, జిల్లా పరిషత్ హై స్కూల్ తవక లాపూర్ సెలక్షన్స్‌లో పోటీపడ్డారు. ఈక్రీడలను మండలం లోని వివిధ పాఠశాల పిడీలు, పీఈటీలు, యాదయ్య శ్రీ నయ్య ,ఇద్దయ్య, రవి సునీత, నవనీత, జ్యోతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ,క్రీడాకారులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## టిఎస్ యుటిఎఫ్ నూతన మండల కమిటి ఎన్నిక

*మర్రిగూడ,30ఆగస్ట్,(ప్రభాతవార్త):*

టిఎస్ యుటిఎఫ్ నూతన మర్రిగూడ మండల కమిటీని ఈ విద్య సంవత్సరానికి సంబందించి శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పి.పరమేశ్వరి, కృష్ణారెడ్డిల అధ్యక్షతన మండల అధ్యక్షులుగా మహేశ్వరం వెంకటేశ్వర్లు ,ప్రధాన కార్యదర్శిగా పున్న కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా నాగవరం శ్రీనివాసరావు, మహిళా ఉపాధ్యక్షురాలుగా పోతుగంటి స్వప్న, కోశాధికారిగా బండారు గోవర్ధన్‌లు ఎన్నికయ్యారు.

# భారీ సంఖ్యలో బిజెపి సభ్యత్వ నమోదు చేయాలి

### ...రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి

*మర్రిగూడ,30ఆగస్ట్,ప్రభాతవార్త:* భారీ సంఖ్యలో బిజెపి సభ్యత్వ నమోదు చేయాలని, బిజెపి బలోపేతం కృషి చేయాలనిభారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. మర్రిగూడ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వ హించిన బిజెపి మర్రిగూడ,నాంపల్లి మండలాల సభ్యత్వ నమోదు కార్య శాలలో మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపిసభ్యత్వ నమోదు కార్యక్రమం సెప్టెంబర్ 2న ప్రారంభం అవుతుందని, మండలాల్లో భారీ ఎత్తున సభ్యత్వ నమోదు చేయాలని కోరారు.సెప్టెంబర్ 5వ తేదీనుండి 26వ తేదీ వరకు ప్రతి బూత్‌లో 200మందిని సభ్యులుగా చేర్పాలని అన్నారు. రాబోయే రోజుల్లో గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను సభ్యులుగా నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల అధ్యక్షులు పాత్లావత్ రాజేందర్ నాయక్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి,రాష్ట్ర నాయకులు యాస అమరేందర్‌రెడ్డి,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూదల భిక్షంగౌడ్, సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ సోమ నర్సింహ గుప్తా,శంకర్ నాయక్, నర్సింహాచారి, వెంకటేష్, కిషోర్, అంబాల రమేష్, శంకర్, జగన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.







## విద్యార్థులకు బెల్టులు పంపిణి

*మర్రిగూడ,30ఆగస్ట్,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ డి.బుచ్చయ్య శుక్రవారం విద్యార్థులకు బెల్టులను అందజేశారు. నేడు ఆయన పదవి విరమణ సందర్భంగా 190 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో బెల్టులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాస బాలరాజు,కృష్ణారెడ్డి,శ్రీను, ప్రేమలత, నాగేంద్రమ్మ, వేదవతి, సుమన,నీలిమ,హైమావతి ,తదితరులు ఉన్నారు.

# అంతర్‌రాష్ట్ర దొంగ అరెస్టు

### పోలీసులను అభినందించిన డిఎస్‌పి



**కట్టంగూర్, ఆగస్టు 30,ప్రభాతవార్త** అంతర్‌రాష్ట్ర చోరీలకు పాల్పడే నిందితుడిని కట్టంగూర్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన నల్లగొండ డిఎస్‌పి కె.శివరాంరెడ్డి అందించిన వివరాల ప్రకారం దొంగతనాలకు పాల్పడుతూ గంజాయి, బంగారం తరలిస్తున్న అంతరాష్ట్ర నిందితుడిని కట్టంగూర్ పోలీసులు శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఇట్టి కేసుకు సంబంధించిన వివరాలను నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి, కట్టంగూర్ పోలీసుస్టేషన్లో శాలిగౌరారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.కొండల్‌రెడ్డి, కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ నన్నెపంగ శ్రీనులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా జంగారెడ్డి మండలం జంగారెడ్డి గ్రామానికి చెందిన పోలవరపు నాగదుర్గాప్రసాద్, భీమవరం జిల్లా రాచేపల్లిగూడెం గ్రామానికి చెందిన యరసాని లక్ష్మణ్, శ్రీను, రాజీవ్‌లు కలిసి ఈ నెల 28న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందిగామ పట్టణంలో రెండు ఇళ్లల్లో దొంగతనం చేశారు. అట్టి బంగారాన్ని హైదరాబాదులో అమ్మేందుకు రెండు ద్విచక్ర వాహనాలపై బయలుదేరారు. మార్గమధ్యంలోని కట్టంగూర్ గ్రామ శివారులో హైవే పక్కన ఈనెల 20న సాయంత్రం ఆగి గంజాయి సేవిస్తుండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కట్టంగూర్ ఎస్ఐ నలుగు వ్యక్తులను,రెండు ద్విచక్ర వాహనాలను గమనించారు. అనుమానంతో వెంటనే తన సిబ్బందితో అట్టి వ్యక్తులను పట్టుకోవడానికి ప్రయత్నించగా అందులో ముగ్గరు వ్యక్తులు ఒక పల్సర్ బైక్ తప్పించుకోగా పోలవరపు నాగదురా ప్రసాద్ పట్టుబడ్డాడు. పట్టుకడిన కానిస్టేబుల్ ఉదయ్‌కుమార్ చేతిని కొరి తప్పించుకునేందుకు ప్రయత్నించగా మరో కానిస్టేబుల్ దుర్గాప్రసాద్ అక్కడకు చేరుకుని నిందితున్ని వలపన్ని పట్టుకున్నారు. ఎస్ఐ శ్రీను నిందితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన వ్యక్తి వద్ద నుంచి 7500ల విలువగల 300గ్రాముల గంజాయి,14.73 తులాల బంగారు ఆభరణాలు, రూ.30వేల నగదు, జీ5 కీప్యాడ్ సెల్ఫోన్తో కలిపి మొత్తం రూ.12లక్షల విలువచే స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. పట్టుబడిన నేరస్తుడు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ పోలీసు స్టేషన్లలో 30కి పైగా దొంగతనం కేసుల్లో ముద్దాయి అన్నారు.కేసుల్లో శిక్ష అనుభవించి వారం రోజుల క్రితం రాజ జైలు నుంచి బయటకు వచ్చి తనకు తెలిసిన పాత నేరస్తులు, స్నేహితులతో కలిసి మరల దొంగతనాలకు పాల్పడటంతో అరెస్ట్ చేసి నల్లగొండ కోర్టులో రిమాండ్ చేసినట్లు డీఎస్పీ తెలపారు. పరారీలోవున్న యరసాని లక్ష్మణ్. శ్రీను, రాజీవ్ లను త్వరలో పట్టుకుంటామని డిఎస్పీ పేర్కొన్నారు.

### ఇద్దరు కానిస్టేబుళ్లకు రివార్డు...



నేరస్తులను పట్టుబడి చేయటంలో ప్రాణాలకు తెగించిన కానిస్టేబుల్ ఉదయ్ కుమార్, దుర్గాప్రసాద్‌ను జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ రివార్డు అందజేసి అభినందించారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది సతీష్, మల్లేష్,శంకర్, సత్యనారాయణ, ఉదయ్‌కుమార్, దుర్గాప్రసాద్‌లు ఉన్నారు.

## గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

### ..భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం
### ...కర్నాటి సురేష్



**చింతపల్లి,30ఆగస్ట్,ప్రభాతవార్త:** గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి బూతు, ప్రతి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను సభ్యులుగా నమోదు చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ అన్నారు.భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండలం సభ్యత్వ నమోదు వర్క్‌షాప్‌ను బిజెపి మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు శివర్ల రమేష్‌యాదవ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీనుండి దేశవ్యాప్తంగా జరిగే బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు అంతా కష్టపడిపని చేసి ప్రతి బూతులో కనీసం 200 మందిని చేర్పాలన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి బూతు, ప్రతి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను సభ్యులుగా నమోదు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్‌రెడ్డి, ఓబిసి సెల్ జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు క్రాంతిరెడ్డి,గంగల వెంకటయ్య,బిజెవైఎం మండల అధ్యక్షులు కుందేళ్ల శ్రీశైలం యాదవ్,బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్‌గౌడ్, అంజి పాలకుర్ల రాజు,గడ్డి మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను మరిపించేందుకే హైడ్రా



నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**కట్టంగూర్,ఆగస్టు 30,ప్రభాతవార్త** ఆరు గ్యారంటీలను మరువిపోయేందుకు హైడ్రా తెచ్చారని, రుణమాఫీని పక్కన పెట్టాలని చూస్తుందని,ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు.ఈమేరకు శుక్రవారం కట్టంగూర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే దమ్ము,ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని చిరుమర్తి విమర్శించారు. ఈ ఎన్నికలకు పోతే గ్రామాల్లో రుణమాఫీ 35 శాతం అయినదని ఇంకా 65 శాతం కాలేదన్నారు.ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గరి నుంచి గ్రామాల్లో తట్టెడు మట్టి పోయలేదని గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా తయారై గ్రామాల్లో డెంగ్యూ,మలేరియా వ్యాధులు వస్తున్నాయని, పంచాయతీ కార్యదర్శులకు సకాలంలో జీతాలు రావడం లేదని ప్రభుత్వ కార్యక్రమాలకు తమ చేతినుంచి డబ్బులను పెడుతున్నారని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చిరుమర్తి వెల్లడించారు. గతంలో మాజీ సిఎం కేసీఆర్‌గారి ప్రభుత్వంలో సెప్టెంబర్,అక్టోబర్ నెలలో మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను మాత్రమే నేడు పంపిణీ చేస్తున్నారని ఈ మధ్య కాలంలో జరిగిన పెళ్ళిళ్ళకు చెక్కులు అందించలేదని చిరుమర్తి విమర్శించారు.ఈ ప్రభుత్వం మోసపూరిత హామీలతో రూ.లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. అలవిగాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచించిందన్నారు. నకిరేకల్‌లో 2018 నుండి 2023 వరకు ఎన్ని కేసులు అయినాయి.ఈ మధ్య 8 నెలల్లో పోలీస్ స్టేషన్ లోఎన్ని కేసులు ఎంత మందికి సుంకం కట్టి పంపించారు అని ఈ ప్రభుత్వానికి చిత్తు శుద్ధి ఉంటే విచారణ చేసుకోవాలని విజిలెన్స్ రిపోర్ట్ తెప్పించుకోవాలని సిఎం రేవంత్ రెడ్డికి సూచించారు. ఈ ప్రభుత్వానికి కక్ష సాధింపు చర్యలు కాకుండా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని చిరుమర్తి డిమాండ్ చేశారు. లేని ఎడల ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చిరుమర్తి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీటిసి తరాల బలరామ్, మాజీ వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి,మాజీ పామనగుండ్ల సర్పంచి వడ్డె సైదిరెడ్డి, మల్లారం మాజీ సర్పంచి దాసరి సంజయ్, అంతటి శ్రీను, అంతటి గణేష్, బోడ యాదగిరి, గుండాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2న కలెక్టరేట్ ఎదుట ధర్నా

**డిండి, ఆగస్టు 30,ప్రభాతవార్త** అధిక ధరలను నిరసిస్తూ సెప్టెంబర్ 2న నల్లగొండ జిల్లా కలెక్టరేట్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేసేందుకు సీపీఐ డిండి మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలనీ సీపీఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పేదవాడు జీవనం సాగించలేని విధంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వాలు అదుపు చేసి సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ల వద్ద సెప్టెంబర్ 2న, రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తున్నట్లు కనకాచారి తెలిపారు.

# శ్రీపతి ల్యాబ్‌లో ఘోర అగ్నిప్రమాదం







**మొదటి పేజీ తరువాయి :**

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన గల శ్రీపతి ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో పరిశ్రమకు తీవ్ర ఆస్తినష్టం జరగగా,ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుండ్రాంపల్లి గ్రామపరిధిలోని శ్రీపతి ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో వెటర్నరీకి సంబంధించిన బల్క్ డ్రగ్స్ ఉత్పత్తులను తయారు చేస్తారు. ఈపరిశ్రమలో మొత్తం 47మంది కార్మికులు పనిచేస్తున్నారు.ఈపరిశ్రమ ప్రొడక్షన్ బ్లాక్-2 రెండంతస్తుల్లో ఉండగా దానిలో ఆరుకు పైగా రియాక్టర్లు ఉన్నాయి.వీటిలో రసాయన ద్రావణాలను ఉపయోగించి బల్క్ డ్రగ్స్ ఉత్పత్తులను తయారు చేస్తుంటారు. శుక్రవారం ఉదయం ఆ బ్లాక్‌లో ఆరుగురు కెమిస్టులు, ఇద్దరు హెల్పర్లతో కలిపి ఎనిమిది మంది విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో ఐదుగురు విధులు ముగించుకొని షిఫ్ట్ మారేందుకుగాను బయటకి వెళ్లిపోయారు. కాసేపట్లోనే రియాక్టర్‌కు అనుసంధానం చేయబడి ఉన్న పైపునుండి సరఫరా అవుతున్న పలు రసాయన ద్రావణాలు లీకయ్యాయి. దీంతో ఆబ్లాక్ 2లో అకస్మాత్తుగా మంటలు ఎగిసి పడటంతో పాటు దట్టమైన నల్లని పొగలు అలుముకున్నాయి. వెంటనే ఆ బ్లాక్‌లో విధులు నిర్వహిస్తున్న మరో ముగ్గురు కార్మికులు అప్రమత్తమయి బయటికి పరుగులు తీశారు. ఈప్రమాదంలో కార్మికులకు ఎలాంటి గాయాలు కాలేదు. ప్రాణ నష్టం తప్పింది.

**భయాందోళనకు గురైన గ్రామస్తులు,ప్రజలు**

గుండ్రాంపల్లి శ్రీపతి ల్యాబ్‌లో అకస్మాత్తుగా దట్టమైన పొగలు కమ్ముకొని గ్రామ ప్రజలను భయాందోళనకు గురి చేసింది. కంపెనీలో రియాక్టర్ పేలిందని, రియాక్టర్లలో గ్యాస్ లీకేజీతో పొగలు కమ్ముకున్నాయని, రకరకాల ప్రచారం జరగడంతో కొద్దిసేపు అయోమయానికి గురయ్యారు. పరిశ్రమ సమీపంలో వ్యాపించిన పొగతో ప్రక్కనున్న జాతీయ రహదారిపై అలముకోవడంతో గ్రామస్తులతో పాటు జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనదారులకు రోడ్డు కనిపించనంతగా మారిపోయి అయోమయం నెలకొన్నది.సమాచారం తెలుసుకున్న నార్కట్ పల్లి సీఐ కె.నాగరాజు,చిట్యాల ఎస్.ధర్మా, లింగయ్యలు హుటాహుటిన సంఘటన స్థలానికి బయలుదేరారు. నార్కెట్ పల్లి, మునుగోడు ఎస్ఐలు క్రాంతి కుమార్, వెంకటేశ్వర్లుతో పాటు స్పెషల్ పార్టీ పోలీసులను రప్పించారు. చౌటుప్పల్, రామన్నపేట నుండి అగ్నిమాపక శకటాలకు సమాచారం అందించడంతో వెంటనే వచ్చిరెండతస్తులల్లోని బ్లాక్-2లో వ్యాపించిన మంటలను ఆర్పివేశారు. అనంతరం బ్లాక్-2లో మిగిలి పోయిన వెటర్నరీ బల్క్ డ్రగ్స్ ఉత్పత్తులను, పరిశ్రమలోని కార్మికులు బయటికి తరలించారు. ఈ ప్రమాదంలో బ్లాక్-2లో భారీ ఆస్తి సష్టం సంభవించింది. అనంతరం పరిశ్రమలో అగ్ని ప్రమాదంతో లేచిన మంటలను




పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కలిసి అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ ఈ ప్రమాదంపై విచారణ జరుపుతున్నామని, పరిశ్రమలో ప్రమాదా నికి గల కారణాలు తెలుసు కుంటున్నామని అందులోని విద్యుత్ సరఫరాతో విద్యుదాఘాతం, రియాక్టర్ పేలుడు లేదా ఇతర కారణమా విచారణలో తేలుతుందని, ప్రమాదం లో ఎవరికి గాయాలు కాలేదని తెలిపారు.ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారణ చేపడతామని చెప్పారు.

**పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**

ఈ పరిశ్రమలో నిబంధనలను పాటించడం లేదని, గతంలో అగ్ని ప్రమాదాలు కూడా చోటు చేసు కున్నాయని పలువురు గ్రామస్తులు, నాయకులు తెలిపారు. అంతేకాకుండా నిబంధ నలకు విరుద్ధంగా విషవాయువులను వదులు తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నిబంధనలను పాటించని శ్రీపతి ల్యాబ్స్ పరిశ్రమ యాజమాన్యం పై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.




## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన జానయ్యగౌడ్



**నకిరేకల్ 30 ప్రభాతవార్త** నాడు తెలంగాణ ఉద్యమకారుడు మలిదశ ఉద్యమంలో పిడి యాక్ట్ కింద జైలు జీవితం అనుభవించిన డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్‌ను వారి స్వగృహంలో కలిసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు భూపతి వెంకట నారాయణగౌడ్, కోశాధికారి కొండ యాదగిరి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు చౌగోని వెంకన్న గౌడ్, కొండ శ్రీను గౌడ్, సభ్యులు కొండ వెంకన్న గౌడ్, సమ్మెట ఉదయ్‌కుమార్ గౌడ్, సమ్మెట తరుణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బెల్లి యాదయ్యకు ఉదారి నాగదాసు పురస్కారం

*నకిరేకల్ 30 ప్రభాతవార్త*



ప్రఖ్యాత తత్వకవి ఉదారి నాగదాసు స్మారక కవితా అవార్డును ఈ 2024 సంవత్సరానికి ప్రముఖ కవి డా.బెల్లి యాదయ్యకు ప్రక టించారు. మూడు దశాబ్ధాలకు పైగా సాహిత్య రంగంలో ఉంటూ ప్రామాణిక రచనలు చేస్తూ ప్రభావశీల కవిత్వం రాస్తున్న తెలుగు కవుల్లో ప్రతి ఏటా ఒకరిని ఎంపిక చేసి ఇచ్చే ఈ అవార్డుకు ప్రముఖ కవి అసోషియేట్ ప్రొఫెసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానా చార్యులు డా.బెల్లి యాదయ్యను ఎంపిక చేసినట్లు అవార్డు కమిటీ అధ్యక్షులు డా.ఉదారి నారాయణ తెలిపారు. రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక సాహిత్య పురస్కారాల్లో ఒకటైన ఈ తత్వకవి ఉదారి నాగదాసు స్మారక అవార్డు ప్రధానం సెప్టెంబర్ 15వ తేదిన ఆదిలాబాదులో జరుగుతుంది అవార్డు కింద రూ.5000 జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేస్తారు. తత్వకవి ఉదారి నాగదాసు స్మారక అవార్డుకు ఎంపికైన డా.బెల్లి యాదయ్యను స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం, మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, నాగార్జునసాగర్ మాజీ శాసన సభ్యులు నోముల భగత్, రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, రాష్ట్ర షీప్, గోట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ డా.దూదిమెట్ల బాలరాజు యాదవ్, ప్రపంచ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య సెక్రటరీ జనరల్ ఎం.వి.గోనారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూక సత్తయ్య, మహాకవి గింజల నర్సింహారెడ్డి, విశ్రాంత చరిత్ర అధ్యాపకులు డా.సూర్యకుమార్, కళాశాల సిబ్బంది, నల్లగొండ ఉమ్మడి జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, కవులు, రచయితలు, కళాకారులు, నకిరేకల్ ప్రముఖులు అభినందించారు.

## గణితంపైనే భవిష్యత్తు ఆధారపడి ఉంది

*నార్కట్‌పల్లి, ఆగష్టు 30 ప్రభాతవార్త*



గణితంపైనే రానున్న భవిష్యత్తు ఆధారపడి ఉందని, విద్యా, వద్య రంగాలతో పాటు విజ్ఞాన శాస్త్ర పరిజ్ఞానం, డాటా సైన్స్ అన్నింటికి గణితమే మూలమని ఐఐటి (ఐఎస్ఎం) ధన్బాద్ గణిత ప్రొఫెసర్ పెంట్యాల శ్రీనివాస్ రావు విద్యార్థులకు వివరించారు.శుక్రవారం మహాత్మాగాంధి విశ్వ విద్యాలయంలో గణిత విభాగాధిపతి డా॥మద్దిలేటి పసుపుల అధ్యక్షతన నిర్వహించిన "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషన్ లెర్నింగ్‌లో గణితం పాత్ర- ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ళు" అనే అంశంపై ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న భవిష్యత్తులో అన్నింటికీ గణితం మూలమని అన్నారు.భవిష్యత్తులో ఐఐటి మరియు ఎన్ఐటి లో పిజి మరియు ఇంజనీరింగ్ విద్యార్థులకు పరిశోధన మరియు ప్రాజెక్టు అసిస్టెంట్ అవకాశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో యుని వర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా॥కొర్రిపల్లి ప్రేమ్ సాగర్, బి ఓ ఎస్ చైర్మన్ డా॥ఉపేందర్ రెడ్డి, అధ్యాపకులు డా॥ఏ.శ్రీనివాస్, డా॥ఎన్.కిరణ్ కుమార్, డా॥ఎం.రామచంద్రుడు, డా॥భిక్షమయ్య మరియు ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటిపారుదల శాఖ పనులపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల

*నకిరేకల్ 30 ప్రభాతవార్త*



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనులపై సమీక్ష సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ పరకిధిలోని బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు పిల్లాయిపల్లి ధర్మారెడ్డి ఆయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రిని కోరిన ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మును గోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జిల్లా కలెక్టర్ హనుమంత్, అధికారులు, ఆయా నియోజకవర్గ పరిధిలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతుల వివరాలు సేకరణ

**చిట్యాల రూరల్, ఆగష్టు 30 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాల్లో రుణమాఫీకి సంబంధించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయధికారి పగిడిమర్రి గారిబాబు పేర్కొ న్నారు. శుక్రవారం చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో రేషన్ కార్డు లేక రుణమాఫీ కాని రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సర్వే కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ పరిశీలించి మాట్లాడారు.రేషన్ కార్డు లేకుండా రుణమాఫీకి దూరమైన రైతులందరికీ ప్రతి గ్రామంలో సర్వే చేసి రైతు కుటుంబాల వివరాల సేకరించి, యాప్‌లో అప్లోడ్ చేసి రుణమాఫి వర్తించేట్లుగా చేస్తామన్నారు.అర్హులైన ప్రతి రైతు వివరాలు సేకరించే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ఏ రైతు కూడా ఆందోళణ చెందవద్దని పేర్కొన్నారు.రూ.2 లక్షల లోపు రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వీణకుమారి, కృష్ణకుమారి, రైతులు పాల్గొన్నారు.

# పశు గణనకు సిద్ధమవుతున్న యంత్రాంగం

మొదటి పేజీ తరువాయి

ఖచ్చితమైన లెక్కలను చేసేందుకు పశు గణనకార్యక్రమం నిర్వమిస్తున్నారు. పశువులు, కోళ్లు, జంతువులు, పక్షుల వివరాలను సేకరించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఎన్యుమరేటర్లను నియమించారు. అఖిల భారత పశుగణన ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో నాలుగు నెలలపాటు కొనసాగుతుంది. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు, నల్గొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. అన్ని ప్రాంతాల్లో డిజిటల్ పశుగణన జరుగుతుంది. దేశవ్యాప్తంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పశుగణన నిర్వహిస్తారు. చివరిసారిగా 2018 అక్టోబర్‌లో చేపట్టారు. ఈసారి మాత్రం ప్రత్యేక యాప్‌ను రూపొందించారు. డిజిటల్ పద్ధతిలో పశుగణన చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో పశుగణన సర్వేకు 184 మంది సిబ్బందిని నియమించారు. 148 మంది ఎన్యుమరేటర్లు, 36 మంది సూపర్వైజర్లను నియమించారు. వీరంతా పశుసంవర్ధక శాఖ అధికారుల పర్యవేక్షణలో పశుగణన చేపట్టనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని గ్రామాల్లో నల్లజాతి పశువులు, తెల్లజాతి పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, బాతులు, కోళ్లు లెక్కించనున్నారు. సూర్యాపేట జిల్లాలో అన్ని రకాల పశువులు సుమారు 19 లక్షల వరకు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిలల్లాలో కూడా అన్ని రకాల పశువులకు ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో నమోదు చేసేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతుంది. ఈ యాప్‌లో ఆవులు, గేదెలు, మేకలు, పందులు, కోళ్లు, గాడిదలు, గుర్రాలు, ఇతర పెంపుడు జంతువులను నమోదు చేయనున్నారు. అంతేకాకుండా పాలు ఇచ్చే గేదెలను వాటి సామర్థ్యాలను లెక్కించనున్నారు. ఆరోగ్య పరిస్థితులను కూడా నమోదు చేయ నున్నారు. సంకరజాతి, దేశీయ జాతి పశుసంపదను వేరువేరుగా సేక రిస్తారు. ఒక్కొక్క దానికి ఓ సంఖ్య



కేటాయించి యాప్‌లో నమోదు చేస్తారు. ప్రస్తు తము వర్షాకాలం కావడంతో పశువులకు పలు రకాల జబ్బులు సోకు తున్నాయి. వాటి నివారణకు అధికారులు తగిన జాగ్రత్తలు తీసు కుంటున్నారు. గ్రామాల్లో పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి జబ్బుల నియంత్రణకు మందులను అందజేస్తున్నారు. రైతులకు పలు రకాల సూచ నలు, సలహాలు ఇస్తూ పశువుల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియ జేస్తున్నారు. పశువుల ఆసుపత్రిలో వివిధ రకాల పశువులతో చికిత్సలు దృశ్యాలు కనిపిస్తున్నాయి. పశు వైద్య అధికారులు, సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ పశువులకు టీకాలు వేస్తూ ఎలాంటి జబ్బులు వ్యాపించకుండా జాగ్రత్తలు పాటిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ డిజిటల్ పశుగణనతో పశువుల లెక్కలు తేలుతాయి. సెప్టెంబర్ ఒకటి నుంచి డిసెంబర్ 31 వరకు పశువుల లెక్కలు తేల్చేందుకు అధికారులు సమయతమవుతున్నారు.

# బుద్ధవనం సందర్శనకు థాయిలాండ్ బౌద్ధ భిక్షువుల ఆసక్తి

## ఆహ్వానించిన బుద్ధవనం అధికారి శివనాగిరెడ్డి

*నాగార్జునసాగర్ 30 ప్రభాతవార్త*

థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లోని వాట్ త్రెమిట్‌లో ఉన్న ఫ్ర బుద్ధ మహా సువర్ణ ప్రతిమాకర బౌద్ధాలయ భిక్షులను బుద్ధవనం బుద్దిస్ట్ ఎక్స్‌పర్ట్ కన్సల్టెంట్ మరియు సిఈఓ, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ డా.ఈమని శివనాగిరెడ్డి ఆహ్వానించారు. స్థానిక మహారాణి సిరికిటి నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న పసిఫిక్ ఆసియా ట్రావెల్ ఏజెన్సి (పాటా) 50వ సమావేశానికి ఆయన తెలంగాణ పర్యాటకశాఖ ప్రతినిధిగా హాజరయ్యారు. పాటా సమావేశ ప్రదర్శనశాలలో తెలంగాణ పర్యాటకశాఖ, పర్యాటక అభివృద్ధి సంస్థ వెల్కమ్ టు బుద్ధవనం పేరిట ఏర్పాటు చేసిన స్టాల్‌ను తెలంగాణ పర్యాటకశాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు ప్రారంభించారని తెలంగాణ స్టాల్‌ను ఇప్పటివరకు 800 మంది అంతర్జాతీయ పర్యాటక సంస్థల ప్రతినిధులు సందర్శించారని వారికి తెలంగాణ పర్యాటక కేంద్రాలతో పాటు నాగార్జునసాగర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేకతలను శివనాగిరెడ్డి వివరించారు. సదస్సులో భాగంగా స్థానిక బౌద్ధాలయాలను సందర్శించిన ఆయన గోల్డెన్ బుద్ధ ఆలయంలోని బౌద్ధ భిక్షులకు కలిసి ఆచార్య నాగార్జునుడు నడియాడిన ప్రదేశంలో నిర్మించిన బుద్ధవనం బ్రోచర్‌ను వారికందించి సందర్శించవలసిందిగా ఆహ్వానించారు. గోల్డెన్ బుద్ధ ఆలయ వాస్తు శిల్పానికి మంత్రముగ్ధుడైన శివనాగిరెడ్డి మాట్లాడుతూ క్రీ.శ.13వ శతాబ్దిలో సుఖతోయ్ రాజులు నిర్మించిన ఈ బంగారు బుద్ధుని విగ్రహం భారతీయ ప్రతిమా లక్షణాలతో అలరారుతుందని



అన్నారు. క్రీ.శ. 1403లో బ్యాంకాక్ ప్రాంతానికి ఈ విగ్రహం తరలించ బడిందని బర్మా దేశీయుల దాడి నుంచి కాపాడుకోవడానికి స్థానిక ఆయుత్థాయ రాజవంశీయులు ఈ బంగారు విగ్రహంపై సున్నపు గారను పూసి ఆయుత్థాయ బౌద్ధరామ శిథిలాల్లో దాచి పెట్టారన్నారు. క్రీ.శ. 1891లో మొదటి రామునిగా బిరుదాంకితుడైన బుద్ధ యోధ చూలలోకే అనే సియాం రాజు, బ్యాంకాక్ నగరానికి తరలించగా ఆ విగ్రహాన్ని మూడో రాముడు ఆసియాటిక్ ప్రాంతానికి 1935లో తర్వాతి పాలకులు ప్రస్తుత ఆలయ ప్రాంగణానికి తరలించి సున్నపు గారను తొలగించి మళ్లీ బంగారు ప్రతిమను నగిసషీగావించారని చెప్పారు. బంగారు బుద్ధ ఆలయ సందర్శనలో తెలంగాణ పర్యాటక శాఖ ప్రతినిధులు మహేష్, ఎస్ఈ సరిత, ప్రభాకర్ పాల్గొన్నట్లు శివనాగిరెడ్డి తెలిపారు.

# ఉత్తమ్‌పై జోస్యం చెప్పిన కోమటిరెడ్డి రాజగోపాల రెడ్డి

*భువనగిరి ప్రభాతవార్త:*



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీద ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి అసక్తికర వ్యా ఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయ్యే అన్ని అర్హతలు ఉత్తమ్‌కు ఉన్నాయని, భవిష్యత్తులో ఎప్ప టికైనా ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని రాజగోపాల్ రెడ్డి జోస్యం చెప్పారు. అసలు ఇప్పటికే ఉత్తమ్ సీఎం అవ్వాల్సిందని, జస్ట్ కొద్దిలో మిస్ అయిందన్నారు. తను ఏదైనా అంటే అది ఖచ్చితంగా జరుగుతుందని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. అందుకే తాను ఊరికే అనడం లేదని, నిజంగా జరిగేదె చెప్తున్నానని, అతి త్వరలో ఉత్తమ్ కుమార్‌ను మనం ముఖ్యమంత్రి అని పిలుస్తామని అన్నారు. కాగా ఈ వ్యాఖ్యలతో ఇటు ఉత్తమ్ వర్గం, అటు రాజగోపాల్ రెడ్డి వర్గం సంతోషంగా ఉన్నా.. రేవంత్ వర్గం మాత్రం గుర్రుగా ఉన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో సకాలంలో పథకాలు అందించాలి

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



శుక్రవారం యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యా లయంలో ఆలేరు బ్లాక్ జాయింట్ మండల లెవెల్ బ్యాంకర్ కమిటీ సమా వేశం నిర్వహించారు. లీడ్ బ్యాంక్ యాదాద్రి భువనగిరి మేనేజర్ శివరామ కృష్ణ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ.. పంట ఋణ మాఫీకి సంబంధించిన గాని ప్రజా ప్రయోగ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రయోజనాలను అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో అందించే ప్రయత్నం చేయాలని సూచించారు. డీవీఏహెచ్ఓ జెడీ కృష్ణ, అడిషనల్ డీఆర్‌డీఓ శ్రీనివాస్, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అంశాలను వివరించారు. ఈ సమావేశంలో నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, యాదగిరిగుట్ట ఎంపీడీవో నవీన్ కుమార్, ఏడీఏ శాంతి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# అరోగ్య కార్యక్రమాలు ప్రజలకు చేర్చాలి

## -డెంగ్యూ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -జిల్లా వైద్య అరోగ్యశాఖాధికారి డా.శ్రీనివాస్

*మిర్యాలగూడ, అగస్టు 30 ప్రభాతవార్త*



వైద్య అరోగ్యశాఖ అరోగ్య కార్యక్రమాలు ప్రజలకు చేర్చడంతో పాటు డెంగ్యూ కేసుల వివరాలు నమోదు పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య అరోగ్యశాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలోని బంగారుగడ్డ పట్టణ అరోగ్య కేంద్రాన్ని అయన సందర్శించిరికార్డులు తనిఖీ చేయడంతో పాటు అరోగ్య అశా కార్యకర్తలను అరోగ్య కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ కేసులను ఎప్పటి కప్పుడు గుర్తించి వైద్యాధికారికి తెలియపర్చి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్.గీతావాణి, డాక్టర్ సంజయ్, హెచ్ఇఓలు వాసుదేవరెడ్డి, ప్రభాకర్, హెచ్ఎస్ సుజల, సిబ్బంది చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబ సభ్యుల గుర్తింపు కొరకు ఇంటింటి సర్వే

## -మండల వ్యవసాయాధికారి సైదానాయక్

*మిర్యాలగూడ, అగస్టు 30 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన రైతు రుణమాఫీలో రేషన్‌కార్డు లేక రుణమాఫీ వర్తించని రైతులకుటుంబాలు గుర్తించి ప్రత్యేక యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్ తెలిపారు. సర్వేలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ మండలం బి.అన్నారం గ్రామంలో గుర్తించిన రేషన్‌కార్డు లేని రైతు కుటుంబ సభ/్యలు నిర్ధారణకొరకు నిర్వహించే ఈ సర్వేలో వ్యవసాయశాఖ అధికారులు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం వరకు ఇంటింటి సర్వే నిర్వహించి నిర్నిత ధ్రువీకరణ పత్రంలో కుటుంబ సభ్యుల వివరాలు పొందుపరిచి వారి అదార్ కార్డుల జీరాక్స్‌లు జత చేసి కార్యదర్శితో ధ్రువీకరించి మండల వ్యవసాయా ధికారికి అందజేస్తే ప్రత్యేక యాప్‌లో వారి వివరాలను, ఫోటో లను అప్‌లోడ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎం.రమేష్‌నాయక్, రైతులు కాంతారెడ్డి, బిక్షమా చారి, సైదిరెడ్డిలున్నారు.

# అంటు వ్యాధులు, విష జ్వరాలు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలి

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 30 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో విస్తరిస్తున్న అంటువ్యాధులు, విష జ్వరాల నుంచి గ్రామీణ ప్రజలను కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండలంలోని అమరవరంలో విష జ ్వరాలు సోకిన బాధిత కుటుంబీకులతో గ్రామంలో నిరసన కార్య క్రమం నిర్వహించి మాట్లాడుతూ హుజూర్‌నగర్ మండలంలో అనేక గ్రామాలలో డెంగ్యు, చికెన్ గున్యా, విపరీతమైన ఒళ్లు నొప్పులతో కూడిన జ్వరాలు వ్యాపిస్తున్న వైద్యాధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. అధికారులు మొబైల్ వైద్య సేవలు అన్ని గ్రామాలకు అందించి రోగ నివారణ చర్యలు చేపట్టాలనా న్నరు. నియోజకవర్గంలో ఉన్న అన్ని పిహెచ్‌సి సెంటర్లలో 24 గంటల వైద్యం అందుబాటులోకి తేవాలని కోరారు. వైద్యాధికారులు ప్రతి ఇంటిలో రక్త నమూనాలు సేకరించి విష జ్వరాలు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి షేక్ ఖాసిం, నాయకులు షేక్ సైదా, సీతారాములు, గోవిందు, పున్నయ్య, బాలసైదులు, సౌభాగ్యం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# రెండు గంటలకే ఆరోగ్య కేంద్రాన్ని వదిలి వెళ్లిన వైద్య సిబ్బంది

### సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న తరుణం
### ఇబ్బందులు పడ్డ రోగులు
### సమయపాలన పాటించని వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

*నూతనకల్,30ఆగస్ట్,ప్రభాతవార్త:*

వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రజలకు విపరీతంగా వ్యాపిస్తున్న తరుణంలో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాల్సిన వైద్య సిబ్బంది సమయపాలన పాటించని వైనం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని పల్లె దవాఖానాలలో శుక్రవారం చోటు చేసుకుంది.ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించి వారికి కావాల్సిన మందులను అందజేసే సిబ్బంది ఆసుపత్రిలో లేకపోవడంతో జ్వరాలబారిన పడిన రోగులు ఆరోగ్య కేంద్రానికి వచ్చి నిరాశతో వెనుదిరిగి వెళ్లాల్సి వచ్చిందని ఆవేధన వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులు విపరీతంగా ప్రభలుతున్న ఈ తరుణంలో ఆరోగ్య సిబ్బంది రోగుల పట్ల శ్రద్ధ వహించకుండా నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తూ ఆసుపత్రి నుండి శుక్రవారం రెండు గంటలకే వెళ్లిపోయారు. ఒక్క స్టాఫ్ నర్స్ మినహా మిగతావారందరూ ఆసుపత్రి ఖాళీ చేసి వెళ్లినట్లు



విశ్వసనీయ వర్గాల సమాచారం.విష జ్వరాలు,అంటువ్యాధులు ప్రబలుతున్న ఇలాంటి సమయంలో ఆసుపత్రిలో ఉండాల్సిన సిబ్బంది లేకుండా వెళ్లిపోవడం పట్ల సిబ్బంది నిర్లక్ష్య ధోరణికి కారణం అధికారుల పర్యవేక్షణ లేకపోవడమా, లేక సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహించడమా అర్థం కావడంలేదని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న ఈ తరుణంలో ప్రజలకు ,రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉన్నతాధికారులు స్పందించి వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకొని మరల ఇలాంటి అసౌకర్యాలు కలుగకుండా ,సమయపాలన పాటించేవిదంగా చూడాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## అన్ని వృత్తుల్లో కెళ్ల ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

*చౌటుప్పల్, ఆగస్టు 30 ప్రభాతవార్త*

అన్ని వృత్తుల్లో కెళ్ల ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడి అన్నారు. గత 41 సం.రాలుగా ఉపాధ్యాయ వృత్తిలో వివిధ హోదాల్లో పనిచేసి శుక్రవారం తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో (తెలుగు) స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన మోటె సత్తయ్య వీడ్కోలు సభకు ముఖ్య అతిధిగా హాజరై సత్తయ్య-సుజాత దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41 సం.రాల పాటు పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో అనేక మందిని తీర్చిదిద్దిన సత్తయ్య పట్టుదల, కృషి, ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. సత్తయ్య కేవలం ఉపాధ్యాయ వృత్తిలోనే కాకుండా ఆయన సంపూర్ణ అక్షరాస్యతలో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. సాహిత్యం, సమాజాకి, కార్యక్రమాల్లో సైతం తన ప్రతిభను చాటుకున్నాడన్నారు. ఉద్యోగానికే విరమణ తప్పా ప్రజా సేవకు కాదన్నారు. నేడు ప్రపంచ దేశాల్లో అగ్ర స్థానంలో ఉన్న వారు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యను అభ్యసించారన్నారు. భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. నేడు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడం కోసం పాటు పడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మరింతగా పెంచే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాల ప్రధనోపాద్యాయులు డి.భార్గవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డా॥కూరేళ్ల విఠలాచార్య, స్థానిక మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, డిసిసిబి చైర్మన్ కుంభం



శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మ వెంకటయ్య, కొయ్యడ సైదులుగౌడ్,బొడిగె బాలక్రిష్ణగౌడ్, అంతటి విజయలక్ష్మీ బాలరాజు, బండమీది మల్లేశం, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, పబ్బు రాజుగౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, బొబ్బిళ్ల మురళి, మొగుదాల రమేష్‌గౌడ్, పాశం సంజయ్‌బాబు, వెంకన్న, ఎంపిపి చైర్మన్ ఊదరి పద్మ, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు జాలిగం రాంమోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి డి.వెంటకయ్య, నాయకులు బల్ల ఉపేందర్, కరుణాకర్, సురేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, నాగుర్ల వెంకన్న, నోడల్ అధికారి నర్సింగ్‌రావు, పిఆర్‌టియు నాయకులు కెఆర్.మాధవరెడ్డి, భాస్కర్, యాదయ్య, బిక్కు, ఉపేందర్‌జి, కమలాకర్‌రెడ్డి, నర్సయ్య, డివి.రావు, ఎవి.లింగయ్య, సరళ, రమాదేవి, యాదయ్య, ప్రతిమా, పద్మావతి, మంగ తదితరులున్నారు.

## చిన్న పరిశ్రమలే దేశానికి వెన్నెముక

### -విద్యార్థులు శిక్షణ, అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

జాతీయ చినన పరిశ్రమల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని నవభారత్ డిగ్రీ, పీజీ కళాశాలలో స్కిల్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షన, అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ చిక్కా ప్రభాకర్ మాట్లాడుతూ.. చిన్న తరహా పరిశ్రమలే దేశానికి వెన్నెముకగా నిలిచి, దేశ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతాయని, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 2021 నుండి ప్రతి ఏటా ఆగస్టు 30న జాతీయ చిన్న పరిశ్రమల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని, విద్యార్థులు, నిరుద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న పరిశ్రమలను ప్రోత్సహించడం, ఆర్థిక సహాయం అందించి పలు రకాల సమస్యను పరిష్కరించడంతో పాటు, దేశాన్ని అగ్ర భాగాన నిలబెట్టవచ్చని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ సఫల్ శిక్షణా




కార్యక్రమంలో భాగంగా సీనియర్ రీసోర్స్ పర్సన్ ఎర్ర శివరాజ్ మాట్లాడుతూ.. కొన్ని దశాబ్దాల క్రితం ఇన్ఫోసిస్, రిలయన్స్ సంస్థలు కూడా చిన్న తరహా పరిశ్రమలు గానే ప్రారంభమై నేడు టాప్ టెన్‌లో నిలిచాయన్నారు. విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, పరిశ్రమల స్థాపనలో, స్వయం ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పరిశ్రమల స్థాపనలో విద్యార్థులకు శిక్షణా, అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవభారత్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కానీ రైతుల నుండి దరఖాస్తులు స్వీకరణ

### -రెండు లక్షలలోపు ఉన్న రైతులకు మాత్రమే
### -మండల వ్యవసాయ అధికారిని రమాదేవి

*మోటకొండూర్,ప్రభాతవార్త ఆగస్టు 30:*

రేషన్ కార్డు లేని వారికి కూడా రుణమాఫీ అమలు చేస్తామని పేర్కొన్నారు. రుణమాఫీ పథకానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం సోమవారం మార్గదర్శకాలు విడుదల చేసిన విషయం తెలిసిందే. కుటుంబం మొత్తానికి కలిపి రూ.2లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసేందుకు రేషన్ కార్డును ప్రమాణికంగా తీసు కోనున్నట్లు మార్గదర్శకాల్లో పేర్కొంది. అందులో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారిని రమాదేవి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెండు లక్షలపైన ఉన్న రైతుల



రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ కానీ రైతులు బ్యాంకుల చుట్టూ రైతు వేదికల చుట్టూ తిరుగుతున్నరు. తక్షణమే ప్రభుత్వం 2 లక్షలపైన ఉన్న అర్హత ఉన్న రైతులకు కూడా రుణమాఫీ చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సంధ్య, శివాని, సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు, గర్భిణిలు పౌష్టికాహారం తీసుకోవాలి

### చిన్నారులు,గర్భిణిలకు వైద్య పరీక్షలు
### వైద్యాధికారి దీపక్

*మర్రిగూడ,30ఆగస్ట్,ప్రభాతవార్త:*



చిన్నారులు, గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ దీపక్ అన్నారు.మర్రిగూడ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు, గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోషకాహార లోపం వల్ల వచ్చే అనారోగ్యాలు, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దీపక్, డాక్టర్ అరుణతార, డా.శాలిని, ఐసిడిఎస్ సూపర్వైజర్లు యశోద, శ్రీలత, అంగ న్వాడీ టీచర్స్ రమాదేవి, లక్ష్మి,విమలతాదేవి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి

*త్రిపురారం,30ఆగస్ట్,ప్రభాతవార్త:*



మండలంలోని వివిద గ్రామాలకు చెందిన 40మంది లబ్దిదారులకు రూ.11,21,500/- విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ మంకెన చిన్న కోటిరెడ్డి శుక్రవారం పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన, నాణ్యమైన కార్పోరేట్ వైద్యం అందించే లక్ష్యంతో ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరం లాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తాజా మాజి సర్పంచులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,జొన్నలగడ్డ వెంకట్‌రెడ్డి,పెద్ద దేవులపల్లి ఫాక్స వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, శ్యాంసుందర్‌రెడ్డి, చింత కాయల యాదయ్య, బైరం కృష్ణ,కోటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉన్నారు.

## విద్యుత్ సౌదా ముట్టడిని జయప్రదం చేయండి

*బీబీనగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త*

విద్యుత్ సౌదా ముట్టడిని జయప్రదం చేయాలని విద్యుత్ బీసి, ఓసి ఐక్య కార్యాచరణ సమితి నాయకులు పేర్కొన్నారు. ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో వచ్చే నెల 4న చేపట్టిన విద్యుత్ సౌదా ముట్టడి, మహాధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఓసి, బిసిలకు విద్యుత్ ంసస్థలో కల్పించిన పదోన్నతులను తెంగాణ ప్రభుత్వం తేదీ 24.10.2019 రాష్ట్ర హైకోర్టు డివిజన్ బేంచ్ ఉత్తర్వులు డబ్లూపి నెం. 4414/ 2016 హైకోర్టు ఉత్తర్వులు 47125/2018 ప్రకారం జూన్ 2, 2014 నుంచి నష్టపోయిన బిసి, ఓసి ఉద్యోగులకు పదోన్నతులు కలి ్పంచాలన్నారు. అలాగే విద్యుత సంస్థలో అన్ని కేడర్లల్లో నేరుగా నియమించబడుతున్న ఉద్యోగులను సీనియార్టీ , మెరిట్ ఆధారంగా సర్వీసు రెగ్యూలూషన్ 26(ఎ) పార్ట్-11, తెలంగాణ రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ రూల్స్ 33(బి), 36(ఐ) హైకోర్టు, సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీబీనరగ్ సబ్ డివిజన్‌లోని ఉద్యోగులు ఎడిఈ ఆర్.కృష్ణయ్య, ఎఇ మనోహర్‌రెడ్డి, సబ్ ఇంజనీర్ రూపారెడ్డి, ఓసి, బిసి నాయకులు నరేస్, ఆర్.బాలనర్సింహా, భూపాల్‌రెడ్డి, కేశవరెడ్డి, కె.జంగయ్య, రాజరత్నం, పరమేష్ తదితరులున్నారు.



# పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### ..ఎస్ఐ ప్రసాద్

*త్రిపురారం,30ఆగస్ట్,ప్రభాతవార్త:*



పరమత సహనాన్ని పాటించి శాంతిభద్రలకు విఘాతం కలగకుండా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని ఎస్ఐ వై.ప్రసాద్ అన్నారు.వచ్చేనెల 7న జరుపుకోనున్న వినాయకచవితి పండుగ సందర్భంగా మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకుల, మత బాధ్యులతో స్థానికంగా శుక్రవారం ఏర్పాటు చేసిన శాంతి కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయకచవితి సందర్భంంగా మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక విగ్రహాల ఏర్పాటుపై ముందస్తుగా ఆన్‌లైన్‌లో నిర్ణీత నమూనాలో నిర్వాహకులు నిర్దేశించిన అన్ని అంశాలతో కూడిన పూర్తి సమాచారం ప్రకారం ధరఖాస్తు చేసుకోవాలన్నారు. విగ్రహాల ఏర్పాటు స్థలం, నిర్వాహక కమిటీ సభ్యుల సమాచారం,నిమజ్జన సమయం,తేదీ,ప్రదేశాలను ముందస్తుగా పోలీసులకు తెలియజేయాలన్నారు.నిమజ్జన సమయంలో డిజేలకు అనుమతి లేదని,రాత్రి 11గంటల లోపు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.మంటపాలవద్ద నిర్వాహకులు విధిగా ఉండాలన్నారు.ప్రజా జీవనానికి భంగం కలుగకుండా మైకులను వినియోగించుకోవాలని ,ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించి ప్రశాంతంగా వినాయక చవితి వేడుకలను,నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించి పోలీసులకు సహకరించాలన్నారు.ఈ సమావేశంలో వివిద రాజకీయ పార్టీల నాయకులు అనుమల శ్రీనివాస్‌రెడ్డి,ధైద శీను,అనుముల శ్రీనివాస్‌రెడ్డి,దస్తగిరి వెంకట్‌రెడ్డి,వెంకన్న యాదవ్,పొనుగోటి హరీష్,శ్యామ్ సుందర్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

## గురుకుల పాఠశాలలు, కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలి

### -రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీడయ్యయాదవ్

*మిర్యాలగూడ, అగస్టు 30 ప్రభాతవార్త*

అద్దె భవనాల్లో నడుపుతున్న గురుకుల పాఠశాలల, కళాశాలలకు వెంటనే సొంత భవనాలు నిర్మించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్నసమస్యలపై గురుకుల సొసైటీ సెక్రటరీ సైదులుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత అరేళ్ల కిందట బిసి గురుకుల భవనాల కొరకు స్థలాన్ని ఎకరించాలని ప్రభుత్వం అదేశించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో నేటి వరకు స్థల సేకరణ చేయలేదన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలలు, కళాశాలలో పాములు, తేళ్లు, ఇతరత్రా పురుగులు వచ్చి విద్యార్థులను కరిచే అవకాశం ఉందన్నారు. తక్షణమే అద్దె భవనాల్లో నడుస్తున్నటువంటి గురుకులాలన్నిటికి సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగాఉన్నటువంటి బిసి



గురుకులాల్లో విద్యార్థుల డిమాండ్ దృష్ట్యా గురుకులాలను నియోజకవర్గానికి రెండు చొప్పున మరో 240 బిసి గురుకులాలను ఏర్పాటు చేయాలని సెక్రటరీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. అయన వెంట బిసి సంఘం నాయకులు మురళీయాదవ్, నాగరాజు, వెంకటేష్, శ్రీనివాస్‌లున్నారు.

## నేతన్నకు చేయూతకు రూ.90కోట్లు విడుదల హర్షనీయం

### -పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాడిపెల్లి శ్రవణ్ కుమార్

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం రఘునాధపురం చేనేత కార్మికుల్లో పొదుపుతో పాటు భద్రత భావాన్ని పెంచేందుకు ప్రవేశపెట్టిన నేతన్నకు చేయూత పథకానికి సంబంధించి ఒకేసారి రూ.90కోట్లను విడుదల చేనేత, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రఘునాధపురం మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్ కృతజ్ఞులు చెప్పారు. తెలంగాణ ప్రాంత యువజన విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సామల భాస్కర్‌లు ఈ సందర్భగా శుక్రవారం మాట్లాడుతూ.. చేనేత మంర్తఇ తుమ్మల నాగేశ్వరరావు ఒకేసరి రూ.90 కోట్లను విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ 2021 సెప్టెంబర్‌లో మొదలైన ఈ పథకం ఈనెల 31న ముగుస్తుందన్నారు. నిధుల విడుదలతో 36,133 మంది చేనేత కార్మికులు లబ్ధి పొందుతారని తెలిపారు. ఈ పథకం ద్వారా చేనేత కార్మికులకు మూడేళ్లలో వడ్డీతోపాటు రూ.60వేల నుంచి రూ.1,29లక్షల వరకు లబ్ధి జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం నేతన్నలను పట్టించుకోకుండా నేతన్నకు చేయూత లబ్ధిదారుకుల బకాయిలు పెట్టిందన్నారు. బకాయిలు లేకుండా నేతన్నలకు సామాజిక భద్రత కలిపనంచాలనే ఉద్దేశంతో నిధులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, సహకరించిన చేనేత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, స్థానిక ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి అందరికీ కృతజ్ఞతలు తెఇపారు. మా చేనేత పవర్లూమ్ కార్మికుల సమస్యలను వారికి సంబంధించిన పథకాలను ఎప్పటికప్పుడు చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి దృష్టికి తీసుకెళ్తూ సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తున్న తెలంగాణ ప్రాంత రాష్ట్ర పద్మశాల సంఘం అధ్యక్షులు కామర్తపు మురళికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రుణమాఫీ రాని రైతుల కుటుంబాల నిర్ధారణ

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్ల మండలంలో మాదాపూర్ రైతువేదికలో రేషన్ కార్డులు లేక రుణమాఫీ లబ్ధిపొందని రైతులకు కుటుంబ నిర్ధారణ చేసి సెల్ఫీ ఫోటోదిగి వివరాలను అప్లోడ్ చేస్తున్నట్లు మండల అధికారి శ్రీ ఉమా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా రేషన్ కార్డు లేక రుణమాఫీ ఆగిపోయిన రైతుల వివరాలను సేకరించడానికి ప్రత్యేక కార్యాచరణలో భాగంగా గ్రామాల వారిగా రైతుల వివరాలు తీసుకొని కుటుంబ సభ్యులతో సెల్ఫీ ఫోటో దిగి రైతుల పూర్తి వివరాలను ఆన్లైన్‌లో అప్లోడ్ చేస్తున్నామని, సుమారు శుక్రవారం 110 మంది రైతుల వివరాలను అప్లోడ్ చేశామని తెలిపారు. రేషన్ కార్డు లేక రుణమాఫీ పొందని రైతులు దరఖాస్తు ఫారంతో పాటు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, బ్యాంకు పాసుబుక్, భూమి పాస్‌బుక్ జాతచేసి వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ పోరుయాత్ర

*మిర్యాలగూడ, అగస్టు 30 ప్రభాతవార్త*



సెప్టెంబర్ 2 నుండి 6 వరకు జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో కస్తూర్బాగాంధీ పాఠశాలలు,గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థు లుఎదుర్కొంటు నమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరుయాత్ర నిర్వహిస ్తున్నట్లు దామరచర్ల మండల కార్యదర్శి వీరన్ననాయక్ తెలిపా రు.శుక్రవారం మండలంలోని కొండ్రపోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్షేమ హాస్టళ్ల పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ కరపత్రాన్ని అవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈపోరు యాత్ర సెప్టెంబర్ 2న మునుగోడు నియోజకవర్గం చండూర్‌లో ప్రారంభమైనల్లగొండ జిల్లా వ్యాప్తంగా 27 మండలాల్లో యాత్ర కొనసాగుతుందన్నారు. విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగామెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అయన వెంట మండల నాయకులు అజయ్, విష్ణు,రాహుల్, గిరిధర్, వంశీ, తరుణ్, అక్షయ్, శిరీష, శ్రీజ, స్రవంతి, స్పందన, ప్రసన్న, నందినిలున్నారు.

## అరోగ్యమిత్రుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*మిర్యాలగూడ, అగస్టు 30 ప్రభాతవార్త*




రాజీవ్ అరోగ్యశ్రీ పథకంలో విధులు నిర్వహిస్తున్న తమను డేటా ప్రాసెసింగ్ అఫీసర్లుగా గుర్తించాలని అరోగ్యమిత్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ, ప్రైవేట్ అసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న అరోగ్యశ్రీ ఉద్యోగులు శుక్రవారం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు పదవ రోజు మిర్యాలగూడ ఏరియా అసుపత్రి ఎదుట నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, అరోగ్యశ్రీ అధికారుల నుండి తమ సమస్యల పరిష్కారానికి ఎలాంటి హామీ రాకపోవడంతో నిరసనకు దిగాల్సి న పరిస్థితి నెలకొందన్నారు. చాలీచాలని వేతనాలతో గత 17ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమకు డేటా ప్రాసెసింగ్ అఫీసర్ హోదా కల్పించి వేతనాన్ని 22,750కి పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సెప్టెంబర్ 2,3 తేదీల్లో హైద్రాబాద్ ట్రస్ట్ కార్యాలయం ఎదుట నిరసన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నబోయిన సుజాత, రామగిరి సుధాకర్, చందాల ఇందిరాణి, కందుల సాలయ్య, పేరెల్లి శేఖర్, కంపసాటి నాగరాజు, బషీరుద్దీన్, జుబేదా, సునీత, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేసేవారికి గొప్ప గౌరవం దక్కుతుంది

## ఎంఈవో నకిరేకంటి రవి

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినికి ఘన సన్మానం

పెన్‌పహాడ్,30ఆగస్ట్,(ప్రభాతవార్త):



వృత్తిలో అంకితభావంతో పని చేసిన ఉపాధ్యాయులకు సమాజంలో గొప్ప గౌరవం ఉంటుందని మండల విద్యాధికారి నకిరేకంటి రవి అన్నారు.శుక్రవారం ఎల్లప్పకుంట తండా గ్రామంలోని ఎంపిపి ఎస్ పాఠశాలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయురాలు పాపని వాణి ఇటీవల బదిలీపై ధూపహాడ్‌కు వెళ్లగా ,ఆమెకు పాఠశాలలో ఏర్పాటు చేసినసన్మాన కార్యక్రమంలో ఎంఈవో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వాణి అంకితభావంతో చక్కటి విద్యాభోధన చేసి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడ్డారని వారి సేవలను కొనియాడారు.ఎక్కడ విధులు నిర్వహించినా ఉత్తమ భోధనతో విద్యార్థుల, తల్లిదండ్రుల మండల ప్రజల మెప్పు పొందాలని కోరారు.అనంతరం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షులు నందాల వినోద్ అధ్యక్షతన నిర్వహించగా, కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ధరావత్ వస్రామ్ నాయక్, పిఆర్‌టియు టిఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాసులు, చెట్ల ముకుందాపురం ప్రధానోపాధ్యాయులు గోపతి రామారావు,జిల్లా ఉపాధ్యక్షులు సంద సైదిరెడ్డి,జాకబ్ రాజ్ కుమార్, ఉపాధ్యాయినిలు మేడారపు శైలజ,ముత్తినేని స్నేహలత,మహేశ్వరి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ బాదావత్ రమేష్,అంగన్వాడీ ఆయా గుగులోతు బుజ్జి,శంకర్, నీలమ్మ, స్వాతి,ఇనూష,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

## ఎస్ఐ రవీందర్.ఘనంగా ప్రారంభమైన మండల స్థాయి క్రీడలు

పెన్‌పహాడ్,30ఆగస్ట్,(ప్రభాతవార్త):



క్రీడలు స్నేహభావాన్ని,మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఎస్ఐ పెరిక రవీందర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో 30,31 తేదీల్లో ఎంఈవో నకిరేకంటి రవి,నోడల్ అధికారి వస్రం నాయక్ పర్యవేక్షణలో చేపట్టిన మండల స్థాయి అండర్ 14,17 బాల బాలికల క్రీడలను ఎస్ఐ ప్రారంభించి మాట్లాడారు. క్రీడలను ఆసక్తితో ఆడి క్రీడాకారులు క్రీడా నైపుణ్యాలను అలవర్చుకొని మండ స్థాయినుండి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని కబడ్డి క్రీడను ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నిలిపారు.ఎంఈవో రవి మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు కబడ్డీ ఖోఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండల స్థాయిలో గెలుపొందిన టీములను జిల్లా స్థాయికి పంపనున్నట్లు తెలిపారు. ఈ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు ఫిజికల్ డైరెక్టర్లు రవికుమార్,సునీత,ప్రమీల నిర్వహణలో జరుగుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్ ఉపాధ్యాయుల బృందం రఫియా, రాములు, వెంకటేశ్వర్లు, భిక్షం,బహాబూబ్ అలీ,పవిత్ర, పద్మ,రాజ్యలక్ష్మి,విజయకుమారి, నాగమణి, శ్రీధర్,హనుమంతు,ఆనంద్ ,భాస్కర్,మనోహర్, కృష్ణయ్య,కేర్ టేకర్ ఉపాధ్యాయులు వీరేంద్ర,మంజూర్, జనార్ధనచారి,వహీద్, సుదర్శన్,నాగు ,సాగర్,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## పాముకుంట ఉన్నత పాఠశాలలో చెవి, ముక్కు గొంతు ఆరోగ్య శిబిరం విజయవంతం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం పాముకుంట ఉన్నత పాఠశాలలో హైదరాబాద్‌కు చెందిన ఆశ్రయ్-అక్మృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ చెవి, ముక్కు, గొంతు సంబంధించి వినికిడి పరీక్షలు, ఇతర ఆరోగ్య పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్, పిఎస్ పాముకుంట, పీఎస్ కాప్రాగూడ విద్యార్థులందరికీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌టీ నిపుణులు, ఆడియాలజిస్టులు, మానసిక వైద్యులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి మైక్ సెట్, కుర్చీలు అందజేత

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీకి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి శుక్రవారం రూ.20వేల విలువగల మైక్ సెట్‌ను గ్రామపంచాయతీ సెక్రటరీకి శుక్రవారం అందజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీకి 10 కుర్చీలను మాజీ సర్పంచ్ సీతాలయ వీరయ్య కార్యదర్శికి శుక్రవారం అందజేశారు. వారిని పంచాయతీ కార్యదర్శి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, పాల చైర్మన్ జూకంటి వీరయ్య, కాలే నరసింహులు, మోటెబాల మల్లేశం, బుడిగే కరుణాకర్, భూపతి బాలరాజు, కొండల్ రెడ్డ, రవి, సత్యం, కదారు విజయ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్విత సాధన ఇతరులు స్ఫూర్తిగా నిలుస్తుంది

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

భువనగిరికి చెందిన పద్మాతి అన్విత ఎన్నో సవాళ్లను ఎదుర్కొని పర్వతారోహణ యాత్రను దిగ్విజయంగా పూర్తిచేసిన కారణంగా డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసిన సదస్సులో భాగంగా ఆమె గొప్ప సాధనను అభినందిస్తూ ఏడీఐ గ్రీన్‌ఫాక్ ఆమె సాహకానికి నరపతీకగా వ్యక్తిగత వృత్తిని ప్రోత్సహించడానికి తమ సంస్థ ద్వారా ఆమెకు రూ.3లక్షల విరాళం ప్రధానం చేసింది. ఈ ఆర్థిక సహాయం ఆమె పర్వతారోహణ యాత్రలో భగంగా ఉన్న ఖర్చులు, సన్నాహాలకు గణనీయంగా దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఏజీఐ గ్రీన్‌ఫిఫక్ ప్రతినిధులు గోవిందీ రాయ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మయంక్ పాఠక్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, శివరామ్, సీనియర్ జనరల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

# ఒరిగిన విద్యుత్ స్తంభం

## పొంచి ఉన్న ప్రమాదం

మోతె,30ఆగస్ట్,(ప్రభాతవార్త):



నిత్యం విద్యుత్ ప్రమాదాలు ఎక్కడో ఒక చోట జరుగుతున్నా అధికారులు నిర్లక్ష్యం వహి స్తున్నారు.మండలంలోని సిరికొండ నుండి మేకలపాటి తండాకు వెళ్లే రహదారి పక్కన ఉన్న పొలంలో విద్యుత్ స్తంభం రోడ్డుపైకి ఒరిగి ప్రమాదకరంగా ఉన్నది.నిత్యం ప్రజలు ఆ రహదారివెంట ప్రయాణిస్తుంటారు. వర్షాలకు ,పొలంలో ఉండ టంతో ఆ స్తంభం ఎప్పుడు పడిపోతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రైతులు పలు మార్లు విద్యుత్ అధికారులకు సమస్యను తెలియజేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదం జరుగకముందే విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల రైతులు,వాహనదారులు కోరుతున్నారు.ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభాన్ని పరిశీలించి వెంటనే సరి చేయిస్తానని విద్యుత్ శాఖ ఏఈ శాంతి తెలిపారు.

# పిఆర్‌టియు మండల కార్యవర్గ ఎన్నిక

మోతె,30ఆగస్ట్,(ప్రభాతవార్త):




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పిఆర్‌టియు సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఉట్కూరి వెంకటరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా ఎం.కిరణ్‌కుమార్,అసోసియేట్ అధ్యక్షులుగా కె.కృష్ణయ్య,కార్యదర్శిగా డి.రమేష్,మహిళా ఉపాధ్యక్షులుగా మర్కాలమంజుల, మహిళా కార్యదర్శిగా ఎస్.శ్రీదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులువంద్రశేఖర్,కార్యదర్శి రామలి ంగారెడ్డి ,తంగేళ్ల జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పుల్లారావును సన్మానించిన స్నేహితులు

పెన్‌పహాడ్,30ఆగస్ట్,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు చలిగంటి పుల్లారావు ఇటీవల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికకాగా,తన స్నేహితులు గురువారం రాత్రి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో పుల్లారావు ఇంకా ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తిప్పిరిశెట్టి వెంకన్న,మామిడి బ్రహ్మం,రాయిరాల వంశి, మామిడి శ్రీధర్,మల్లెపల్లి దుర్గారావు,తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి

## -బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య

*గుండాల (ప్రభాతవార్త):*



క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం మరింత కృషి చేయాలని బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గుండాల మండల కేంద్రంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని తక్షణమే ఎటువంటి షరతులు లేకుండా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ రైతంగానికి ఎటువంటి విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేయాలని, ఓవర్ లోడ్ సమస్య కలిగిన ట్రాన్స్ ఫార్మర్లను గుర్తించి అదనపు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి రాయితీ నిధులను విడుదల చేయాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇచ్చిన హామీలను విస్మరిస్తే బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. జిల్లాలోనే అత్యధిక సభ్యత్వ నమోదు గుండాల మండలంలో నమోదు చేయాలని, అందుకు ప్రతి బీజేపీ కార్యకరన సైనికుని వలె పనిచేయాలని సోమ నర్సయ్య పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఏ రాజకీయ పార్టీ నాయకుడైన వ్యవహరించిన భవిష్యత్తులో తగిన మూల్యం ప్రజల చేతిలో చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశానికి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రావులమ్మలేశం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమన్న, పింగల్ విజయ రెడ్డి, వివాకర్ రెడ్డి, రేణుక, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు

*వలిగొండ (ప్రభాతవార్త):*



వాహన చోదకులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ యదయ్య అన్నారు. శుక్రవారం వాహన తనిఖీలో భాగంగా వలిగొండ పట్టణ అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెంబర్ ప్లేట్లు లేకుండా, లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపవద్దని, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే నేరగ్రస్తులవుతారని అన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులే శిక్షార్హులవుతారని, తమ పిల్లలకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలతో చెలగాటం ఆడద్దని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఏఎస్ఐలు సత్యనారాయణ, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ డైరెక్టర్ పదవి పోటీలలో సందిల భసకర్ గౌడ్

## -ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ శ్రేణుల పూర్తి ఆశీర్వాదంతో రంగంలోకి

## -డయిరీతో 20 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ప్లస్ పాయింట్

*రాజాపేట (ప్రభాతవార్త):*



రాజాపేట మండల కేంద్రానికి చెందిన పాల సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ మదర్ డైరీ డైరెక్టర్ పదవికి పోటీ చేస్తూ ప్రచారం దూసుకెళ్తున్నాడు. రాష్ట్ర బీఆర్ఎస్ నేతల మద్దతుతో ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్టీ పెద్దల సహకారంతో భాస్కర్ గౌడ్ పోటీకి దిగారు. మదర్ డైరీతో 20 సంవత్సరాలు సుదీర్ఘ అనుభవము ఉన్న ఆయన ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి బీఆర్ఎస్ పార్టీవారు ఏకగ్రీవంగా అభ్యర్థిని ఖరారు చేసి తమ శక్తి యుక్తులను ఉపయోగిస్తున్నారు. వచ్చే నెల 4వ తేదీ నామినేషన్ల దాఖలు చేయాల్సి ఉండగా మొత్తం ఆరు డైరెక్టర్ల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం వచ్చేనెల 4వ తేదీ 296 సొసైటీల చైర్మన్లు పోటీ చేసే అర్హత ఉంది. బీఆర్ఎస్ పార్టీకి మదర్ డైరీపై గట్టిపట్టు ఉండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం ఈసారి ఎన్నికలు అనివార్యమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతంలో అధిక శాతం ఏకగ్రీవంగా ఎన్నికలు కాగా ఈసారి అలాంటి పరిస్థితులు కానరావడం లేదు. ఆరు డైరెక్టర్ల స్థానాలలో సందిల భాస్కరన గౌడ్, బీఆర్ఎస్ పార్టీతరపున తప్పకుండా ఒక డైరెక్టర్ స్థానాన్ని దక్కించుకునే పరిస్థితులు అధికంగా కనిపిస్తున్నాయి. అధికంగా ఓట్లు ఉన్న ఆలేరు నియోజకవర్గానికి చెందిన సన్నిధిలో భాస్కర్ గౌడ్ 20 సంవత్సరాల పాటు బాల సొసైటీ సెక్రటరీగా కొనసాగిన అనుభవం ఉంది. బీఆర్ఎస్ పార్టీ పెద్దలు అండదండలు, రెండు దశాబ్దాల అనుభవం, పాల చైర్మన్లతో సాన్నిహిత్యం మదర్ డైరీ డైరెక్టర్గా భస్కర్ గెలుపుకు అవకాశాలుగా కనిపిస్తున్నాయి.

# అంబేద్కర్ బాటలో పయనించాలి

## -విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో వక్తల పిలుపు

*రాజాపేట (ప్రభాతవార్త):*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ భూమి పూజ కార్యక్రమాన్ని జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో పారుపల్లి గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి దళిత బహుజన సంఘాల నేతలు మోత్కుపల్లి ప్రవీణ్, జూకంటి ప్రవీణన కుమార్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఇచ్చిన ఓటును ఆయుధంగా మల్చుకొని రాజ్యాధికారానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు భూపతి మహేష్, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవీందర్, కార్యదర్శి భూపతి బాలకృష్ణ, కోశాధికారి భూపతి వెంకటేష్, తాళ్లపల్లి బాలరాజ్, సభ్యులు చిన్న బాబురవు, భూపతి సుధాకర్, భూపతి బాలరాజ్, భూపతి పరమేష్, తాళ్లపల్లి శ్రీకాంత్, తాటికాయల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



యాద్రాద్రి భువనగిరి వార్త

# రైతు రుణమాఫీ కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

*ఆలేరు (ప్రభాతవార్త):*



ఆలేరు మండల కేంద్రం శారాజీపేట గ్రామంఉల రైతు రుణమాఫీ కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి బి.గోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ 2024లో భాగంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ జరగకపోవడం వల్ల రుణమాఫీ జరగని రైతుల కుటుంబ సర్వేను వ్యవసాయ శాఖ చేపట్టిందని, కుటుంబ సభ్యుల నిర్ధారణ జరగకపోవడం వలన రుణమాఫీ కాని ప్రతి ఒక్క రైతు తమ యొక్క కుటుంబ సభ్యుల నిర్ధారణ వ్యవసాయ శాఖ అధికారుల వద్ద చేపించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాస్ గౌడ్, ఏఈఓలు నాగార్జున, శివకుమార్, గ్రామపంచాయతీ కారోబార్ సోమయ్య, రైతుల మంత్రి దేవేందర్, మొరిగాడి ఆగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

*ఆలేరు (ప్రభాతవార్త):*



ఆలేరు మండలం కేంద్రం మంతపురి గ్రామానికి చెందని గుళ్ళపల్లి కావ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో వారికి ముగ్గురు అమ్మాయిలు తల్లిని కోల్పోయిన ఈ విషయాన్ని తెలుసుకుని శుక్రవారం బండారి ప్రసాద్ ముదిరాజ్ వారి కుటుబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి 50 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ ముదిరాజ్ పాప వత్సల పుట్టిన రోజు సందర్భంగా అందజేశామని, మానవ సేవే మాధవ సేవ అని నమ్మి ఈ కార్యం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి రాములమ్మ, కావ్య కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలు పేరపు కొమురయ్య, దంతూరి వెంకటేష్, శ్రీను, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. కావ్య కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, బంధువులు ప్రసాద్ చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృతురాలి కుటుంబానికి నక్కిర్త కనకరాజు ఆర్థిక సాయం, పరామర్శ

*రాజాపేట (ప్రభాతవార్త):*



రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన భీమగాని సునీత గతవారం రోజుల నుండి డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ మరణించగా కుటుంబాన్ని శుక్రవారం నక్కిర్త కనకరాజు పరామర్శించి, రూ.5వేలు ఆర్థిక సాయం అంద జేశారు. కుటుంబబానికి మనో ధైర్యాన్ని అందించారు. నక్కిర్త కనకరాజు ఔదారనయం పట్ల గ్రామస్తులు అభినందించి కృతజ్ఞతలు చెప్పారు.

# దూర విద్యతో ఉన్నత చదువులు, కొలువులు పొందవచ్చు

**- బిఆర్ఏ ఓయు జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్**

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 30 ప్రభాతవార్త*

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూర విద్య ద్వారా ఉన్నత చదువులతో పాటు కొలువులు సాధించవచ్చని బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ బాణోతు ధర్మానాయక్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను సందరి ్శంచి మాట్లాడుతూ కుటుంబ సమస్యలతో, ఇతర కారణాలతో చదువుకు దూరమైన గృహిణిలు, వ్యాపారులు, వివిధ ఉద్యోగాలు చేసేవారికి దూర విద్యద్వారా పై చదువులు, ఉన్నత చదువులు చదువుకునే అవకాశం ఉందన్నారు. అతి తక్కువ ఫీజుతో నచ్చిన కోర్సులో చేరి డిగ్రీ, పిజి పట్టాలు సాధించవచ్చని తెలిపారు. బిఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదివే ఎస్సీ, ఎస్టీ, బిసి, దివ్యాంగుల విద్యార్థులకు స్కాలర్‌షిప్ ద్వారా చదువుకునే అవకాశం కోసం యూనివర్సిటీ అధికారులు కృషి చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో అడ్మిషన్లు పెంచేందుకు స్టడీ సెంటర్ కోఆర్డినేటర్లు, అధ్యాపకులు, సోషల్ మీడియా, వివిధ గ్రామాలలో ప్రచారంచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా యూనివర్సిటీ రిజి స్ట్రార్



డా.సుధారాణితో స్థానిక స్టడీ సెంటర్ కౌన్సిలర్లకు యూనివర్సిటీ విషయాలు తీసుకునే నిర్ణయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునిత, ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్, కోఆర్డినేటర్ ఎస్.బాలరాజు, కౌన్సిలర్స్ రామారావు,ప్రియాంక, డాక్టర్ నాగేష్, నాగార్జున, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మినారాయణ, జాక్టో సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల వారీ ఓటర్ల జాబితా శ్రద్ధగా వేగవంతంగా చేయాలి

**- ఆర్డీవో శ్రీనివాసులు**

*మేళ్లచెరువు ఆగష్టు 30 ప్రభాతవార్త*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన గ్రామ పంచాయితీల కార్యదర్శుల సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ వార్డుల వారీ ఓట ర్ల జాబితా కార్యక్రమాలను శ్రద్ధగా వేగవంతంగా చేయాలని అన్నారు. ప్రతి వార్డులో గల కుటుంబ సభ్యులంతా ఓటర్ల జాబితాలో ఒకే దగ్గరఉండే విధంగా చూడా లని, అట్టి పద్ధతుల గురించి వివరించారు. ఇప్పటి వరకు జరిగిన ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాలు పరిశీలించారు. గ్రామాల పరిశుభ్రత పట్ల అధిక ప్రాధాన్య త ఇవ్వాలని కోరారు. సీజనల్ వ్యాధులను, దోమలను అరికట్టేందుకు కార్యదర్శులంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ పోలేని జ్యోతి, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, ఎంపివో తిరునగరు గోపి, గ్రామపంచాయితీల కార్యదర్శులు అబ్దుల్ ఫరీద్, పవన్‌కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, నాగలక్ష్మి, రషీద్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, దీప్తి, రాజశేఖర్‌రెడ్డితోపాటు బిఎల్‌వోలు, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మంజూరు చేయాలి

*నేరేడుచర్ల ఆగష్టు 30 ప్రభాతవార్త*

పాలకవీడు మండలంలో కొత్త సమీకృత గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కాంప్లెక్స్ మంజూరు చేయాలని కోరుతూ శు క్రవారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్‌కు జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతీలాల్ నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోతీలాల్ స్తానిక విలేకరులతో మాట్లాడుతూ అత్యంత అధిక గిరిజన జనాభా ఉన్న పాలకవీడు మండలంలో కొత్త గిరిజన సంక్షేమ గురుకుల ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ప్రారంభించాలని రా ష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరగా సంబందిత శాఖకు ప్రతిపాదిస్తూ మంత్రి జారీ చేసిన సిఫారసు లేఖను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శికి అందజేసినట్లు వివరించారు. పరిశీలించి మంజూరు చేయడానికి ప్రయత్నిస్తానని సానుకూలంగా సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి స్పందించినట్లు తెలిపారు.



# శాకాంబరిదేవిగా విజయ దుర్గ

*నేరేడుచర్ల ఆగష్టు 30 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో అమ్మవారిని శ్రావణ మాసం 4వ శు క్రవారం సందర్భంగా శాక ాంబరిదేవిగా దర్శనమిచ్చింది. ఆల య పూజారి మొలుగు శ్రీనివాసశాస్త్రి ప్రత్యేక అభిషేకం చేసి అమ ్మవారిని వివిధ రకాల కూర గాయలతో శాకాంబరిదేవిగా అలంకరించగా భక్తులను ఆకట్టుకుంది. శాకాం బరిదేవిగా దర్శనమిచ్చిన విజయదుర్గ అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సాంప్రదాయసిద్ధంగా సామూహిక కుంకుమార ్చనలు చేశారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేసి కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

# క్రీడలతో ఏకాగ్రత ఆత్మ విశ్వాసం పెంపొందుతుంది

*నేరేడుచర్ల ఆగష్టు 30 ప్రభాతవార్త*



క్రీడలతో వ్యక్తిగత క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ ్చలకూరి ప్రకాశ్, మున్సిపల్ కమీషనర్ యడవెల్లి అశో క్‌రెడ్డి, మండల విద్యాదికారి పానుగోతు చత్రునాయక్‌లు అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రామాపురంలో బిసి గురుకుల పాఠశాలలో స్కూ ల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిసు ్తన్న నేరేడుచర్ల, పాలకవీడు మండలాల ఉన్నత పాఠశాలల విద్యార్ధులకు మండలస్థాయి క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ క్రీడలు శారీరక ధారుఢ్యం , మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. విద్యార్ధులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న, పాలకీడు, జాన్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాదా ్యయులు బట్టు మధు, ఎల్.శ్రీనివాసరావు, ఇంజమూరి కాటయ్య, లింగయ్య, మరియానంద స్కూల్ కరస్పాండెంట్ పి.లూకాస్, ఎస్టీఎఫ్ మండల కార్యదర్శి పిడి ఎం.యాదగిరి, ఏసుపాదం , శ్రీనివాస్, భాస్కర్, కవిత, ఉపాద్యాయులు శ్రీరామ్‌రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# బూరుగడ్డలో ఘనంగా గ్రామ దేవత ముత్యాలమ్మ జాతర

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 30 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డలో గ్రామదేవత ముత్యాలమ ్మ పండుగ జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే జాతరలో భాగంగా పొట్టేలు, మేకపోతులు, కోడి పుంజులను బలి ఇచ్చి గ్రామంలో పాడి పంట చల్లగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 30 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో 25వ వార్డులో బుడిగె భారతమ్మ, దగ్గుపాటి రాణి, గడ్డం ఉమ వీరయ్యలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను శుక్రవారం హుజూర్‌నగర్ మున ్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డిలు లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా గడ్డం ఉమ వీరయ ్యకు రూ.60 వేలు, దగ్గుపాటి రాణికి రూ.14 వేలు, బుడిగె భారతమ్మకు రూ.17,500లు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్ొ్గన్నారు.

# ఇంటింటా జ్వర సర్వే

*నేరేడుచర్ల ఆగష్టు 30 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఇంటింటా జ్వర సర్వే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం మున్సిపాల్టీలోని 11వ వార్డులో వార్డు ఆఫీసర్ పెండెం పాపయ్య, ఆశ వర్కర్ ఎడవెల్లి మంజులలు ఇంటింటా తిరుగుతూ వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాదుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎవరికైనా జ్వరం ఉంటేప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.



# సమస్యల వలయంలో గిరిజన గురుకుల పాఠశాల

### -విద్యార్థులకు త్రుటిలో తప్పిన విద్యుత్ ప్రమాదం
### -తల్లిదండ్రులకు గోప్యంగా ఉంచిన సిబ్బంది
### -సుమారు మూడు నెలలు గడుస్తున్నప్పటికి సిలబస్ ప్రారంభించని టీచర్స్




*తుంగతుర్తి, ఆగష్టు 30 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని అన్నారం ఎక్స్ రోడ్డు సమీపంలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాల సరైన వసతులు లేక పాఠశాలలో ఉన్న సుమారు 600మంది విద్యార్థులు చదువుకుంటున్నటు వంటి గురుకుల పాఠశాలలో త్రుటిలో విద్యుత్‌షాక్ నుండి తప్పిన ప్రమాదంలో వరుసగా గురుకులాలో జరుగుతున్నటు వంటి ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని సమస్యలను వెతికి తీసి చక్కదిద్దుకోవడం దురదృష్టవశాత్తుగా తల్లిదండ్రులు భావిస్తున్నారు. ప్రమాదవశాత్తు ఇద్దరు విద్యార్థులకు సుమారు మూడు గంటల సమయంలో బాత్రూంలో వద్ద షాకు గురై ఉన్నటు వంటి విద్యార్థులను గోప్యంగా ఆసుపత్రికి తరిలిస్తున్న సమయంలో విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వచ్చి సిబ్బందిని అడగగా కిడ్ని నొప్పిగా చిత్రీకరించి హాస్పిటల్‌కు తరలించడం జరిగింది. మినరల్ వాటర్ నెలరోజులుగా సమస్య ఉన్నప్పటికీ త్రాగునీరు కోసం వనరులు లేకపోవడంతో అక్కడ ఉన్నటువంటి వాటర్‌ని తాగడం ఇబ్బందిగా ఉందని విద్యార్థులు వ్యక్తం చేశారు. అలాగే సుమారు పాఠశాలలు ప్రారంభించి మూడు నెలలు అవుతున్నప్పటికి కొన్ని సబ్జెక్టులు చెప ్పకుండానే పరీక్షలు నిర్వహించినట్లు విద్యార్థులు తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి కనీస వసతులు కల్పించాలని విద్యార్థులు కోరుకుంటున్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు అలవర్చుకోవాలి

### -సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ఏడకొండలు

*తుంగతుర్తి, ఆగష్టు 30 ప్రభాతవార్త:*

క్రీడలు మానసిక ఉల్లాసం పెంపొందిస్తాయని సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ఏడుకొండలు అన్నారు. మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో పానుగంటి సుమతిదేవి స్మారకర్థం దాయం రాజిరెడ్డి చారిటుబుల్ సౌజన్యంతో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను గురువారం ఎమ్మెల్యే మందుల సామేల్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించగా, శుక్రవారం చారిటుబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి విద్యార్థులతో కబడ్డీ ఆడి రెండవ రోజు ఆటలు ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు సీఐ, ఎస్ఐ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూత క్రీడల్లో ప్రతి ఒక్కరూ రాణించాలని, క్రీడలు రేపటి తరానికి ఎంతో దోహదపడుతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించినట్లయితే ముందు భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తన తాత అయిన దాయం రాజిరెడ్డి స్మారకార్థం తన తండ్రి దాయం విక్రంరెడ్డి కొన్ని సంవత్సరాలుగా జిల్లా స్థాయి క్రీడలను మన వెంపటి గ్రామంలో నిర్వహించగా అట్టి క్రీడలలో నైపుణ్యం పొంది ఎంతో మంది మన గ్రామం నుండి ఉద్యోగాలు సాధించారని అదే స్ఫూర్తితో క్రీడాకారులకు, కళాకారులకు



తమ వంతు కుటుంబ సభ్యుల సహకారం ఎప్పుడు గ్రామానికి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ క్రీడలను ఎస్‌జీఎఫ్ మండల చైర్మన్, ఎంఈవో బోయిన లింగయ్య సూచనలతో ఫిజికల్ డైరెక్టర్ ఎస్‌జిఎఫ్ మండల కార్యదర్శి కొండగడుపుల యాకయ్య, వ్యవహారకులుగా ఉంటూ వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు సూచనలిస్తూ చక్కటి ఆటలు ఆడించారని అందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకటరామనర్స మ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత శ్లోకాల పోటీలు

*కొండమల్లేపల్లి, ఆగష్టు 30 ప్రభాతవార్త:*

త్రైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి తరపున నల్లగొండ కమిటీ కృష్ణాష్టమీ వేడుకల్లో భాగంగా కొండమల్లేపల్లిలో శుక్రవారం భగవద్గీత శ్లోకాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి పొందిన సిద్ధార్థ పాఠశాల విద్యార్థి సాత్విక్, రెండో బహుమతి పొందిన గౌతమి స్కూల్ విద్యార్థి ఎం.విద్య, మూడో బహుమతి పొందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి కె.కిరణ్ గెలుపొందారు. భగవద్గీత శ్లోకాల పోటీలో సాయి సిద్ధార్థ స్కూల్, గౌతమి, కృష ్ణవేణి, రెయిన్‌బో సంస్కృతి పాఠశాలలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక నల్లగొండ కమిటీ అధ్యక్షుడు సభ్యులు పగిడిమర్రి వెంకటేశం, మేకల శ్రీనివాసులు, మేకల చంద్రమౌళి, చక్రధర్, పరమేష్, కార్తీక్,రంగారెడ్డి, వెంకటమ్మ, కవితలు పాల్గొన్నారు.



# తిరుమలగిరిలో మండల స్థాయి క్రీడలు

*తిరుమలగిరి ప్రభతవార్త:*



తిరుమలగిరి మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడాకారుల ఎంపిక కోసం శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాంగణాన్ని పరిశీలించారు. 2024-25 సంవత్సరానికి గాను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక సెప్టెంబర్ 3న బాలికలకు సెప్టెంబర్ 4వ తేదీన బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విభాగాలలో క్రీడాకారుల ఎంపికలు ఉంటాయని మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, తిరుమలగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు దామర శ్రీనివాస్ తెలియజేశారు. వివరాల కోసం జీఎఫ్ మండల బాధ్యులు ఫీజికల్ డైరెక్టర్ కురిమెళ్ళ మహేష్ 9640453456ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు వెంకన్న రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.




# పడకేసిన పారిశుద్ధ్యం

### -ముదురుతున్న డెంగ్యూ జ్వరాలు

*తుంగతుర్తి, ఆగష్టు 30 ప్రభాతవార్త:*



పల్లెల్లో పారిశుధ్యం పట్టి ంచుకొనే నాథుడే లేదని ..అది కారుల పాలన వచ్చిన తరు వాత గ్రామాల్లో చెత్త సేకరణ పూర్తిగా బందు అయిందని...నిధులు లే నందున ట్రాక్టర్ నడపలేక పోత ున్నామని గ్రామస్థాయి అధికారులు చెప్పుతున్నారని, పేర ుకపోవయిన చెత్తతో వాన ముసుర్లు పడి దోమలు విపరీతంగా పుటు ్టకొ స్తున్నందున డెంగ్యూ జ్వరాలు, వైరల్ జ్వరాల భారీన పడి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడికి గురవుతున్నారని, ప్రభుత్వ దావాఖానాలో డెంగ్యూ జ్వరాలకు తగిన చికిత్స అందడం లేదని, డెంగ్యూ, వైరల్ జ్వరాల నివారణపై ప్రభుత్వం శ్రద్ధ వహించి ప్రజలను ఆదుకోవాలని, ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యం అందేవిధంగా సంబంధిత మెడిసిన్, డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత ్వం చర్యలు చేపట్టాలని, స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ అధికారులతో రివూ ్య చేసి డెంగ్యూ, వైరల్ జ్వరాలను అరికట్టే విధంగా ఆదేశాలు ఇవ్వాలని అన్నారు.

# శాంతియుతంగా వినాయక చవితి జరుపుకోవాలి

### ఎస్ఐ వీరబాబు

*పెద్దవూర, ఆగష్టు 30 ప్రభాతవార్త:*



శాంతియుతంగా వినాయక చవితి జరుపుకోవాలని ఎస్ఐ వీరబాబు అన్నారు. శుక్రవారం పెద్దవూర పోలీస్‌స్టేషన్‌లో వినాయక నిర్వాహకులు, పెద్దల అందరితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే స్థలాలు, తీసుకోవాల్సి న జాగ్రత్తలపై తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వ్యక్తులు ముందస్తుగా అన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని అని పర్మిషన్లు తీసుకోవాలని విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త తీసుకోవాలని, నిమజ్జనం రోజు ఉత్స వాల రోజు ప్రశాంతంగా ఉరేగింపు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పబ్బు గిరి, వూరె వెంకన్న, శ్రీను, హాజీ, నరసింహా, వెంకన్న, కోమల శ్రీరాములు తదితరలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన మున్సిపల్ కమీషనర్

*మోత్కూర్ ప్రభాతవార్త:*

శుక్రవారం వనమోహత్స ంలో కార్యక్రమంలో భాగంగా 1వ వార్డులో, 2వ వార్డులో మున్సి పల్ చైర్ పర్స న్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహ, మున్సి పల్ కమీషనర్ సి.శ్రీకాంత్‌లు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సి లర్ పురుగుల వెంకన్న, 2వ వార్డు కౌన్సి లర్ కారుపోతఉుల శిరీష శ్రీను, మున్సి పల్ సిబ్బంది పాల్గొన్నారు.



# హత్య కేసులో నిందితుల అరెస్ట్

### -సోదరుడి ఫిర్యాదుతో పూడ్చిన మృతదేహానికి పోస్టుమార్టం

### -వివరాలు వెల్లడించిన డిఎస్పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, అగస్టు 30 ప్రభాతవార్త*

మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో బిక్షాటన చేస్తూ ఉంటాడు..డబ్బులు దండిగా రావడంతో అదే గ్రామంలో మహిళతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ గుట్టు తెలుసుకున్న మహిళ కుమార్తె, అల్లుడు, కుమారుడు గుట్టుగా అతన్ని మట్టుపెట్టారు. రెండు రోజుల తర్వాతగది నుండి దుర్వాసన రావడంతో..తప్పు తాగి చనిపోయాడు అంటూ..వారే గ్రామస్తులను నమ్మించారు. అతనిని ఖననంచేశారు. మిర్యాలగూడలో ఉంటున్న అతని సోదరుడు అన్న మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతోతహశీల్దార్ సమక్షంలో పోలీసులు అతని మృతదేహాన్ని బయటకు తీసి డాక్టర్లతో పోస్టుమార్టం నిర్వహించిన ఘటన శుక్రవారంమిర్యాలగూడ మండలం ఐలాపురంలో చోటు చేసుకుంది. మిర్యాలగూడ డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి రాజశేఖర్‌రాజునిందితుల వివరాలు వెల్లడించారు. ఐలాపురం గ్రామానికి చెందిన భాణావత్ జాను(40) ఒంటరిగా ఉంటూ మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లోబిక్షాటన చేస్తు జీవిస్తున్నాడు. కాగా ఈనెల 28న అతని ఇంటి నుండి దుర్గంధం వెదజల్లుతుండడంతో పరిశీలించిన గ్రామస్తులు చనిపోయినట్లుగుర్తించారు. సమీప ఇంటివారైన భాణావత్ అంజమ్మ కుటుంబాన్ని వాకబు చేయగా తాగి చనిపోయినట్లు తెలిపారు. దీంతో గ్రామస్తులంతాకలిసి మిర్యాలగూడలో ఉంటున్న సోదరుడు భాణావత్ కృష్ణకు సమాచారం అందించారు. జాను



మృతదేహంపై తీవ్రగాయం ఉండడంతోగమనించిన కృష్ణ గ్రామస్తులతో కలిసి అరా తీసేందుకు ప్రయత్నించినప్పటికీ నిందితులు దుర్వాసన వస్తుందంటూ హడావుడి చేయడంతో ఖననం చేశారు. కాగా అన్న మృతిపై సోదరుడు గ్రామంలో విచారించగా మృతుడు జానుకు సమీపంలోని మహిళ అంజమ్మతో అక్రమ సంబంధం ఉందని, విషయంతెలుసుకున్న అమె కుమారుడు భాణావత్ సతీష్, కుమార్తె ధరావత్ నాగమణి, అల్లుడు నాగరాజులు జానును కొట్టి చంపినట్లు తెలుసుకున్నాడనిసమాచారం. దీంతో తన అన్న మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ మిర్యాలగూడ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ధర్యాప్తు చేపట్టిన పోలీసులు మిర్యాలగూడ తహశీల్ధార్ హరిబాబు సమక్షంలో పూడ్చిన జాను మృతదేహాన్ని బయటకు తీసి ప్రభుత్వ వైద్యుడితో పోస్టుమార్టంనిర్వహించారు. కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు. అయన వెంట రూరల్ సిఐ కె.వీరబాబు, ఎస్ఐ నరేష్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ బిటినాయక్, నాగేశ్వర్‌రావు, సిబ్బంది దస్రూ, ఉషా, బంటు రమణలున్నారు.

# విష జ్వరాలతో తల్లడిల్లుతున్న ప్రజలు

### - బొల్లు యదగిరి

*మోత్కూర్ ప్రభాతవార్త:*



డెంగ్యూ మలేరియా విషజ్వరాలు తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా మారుమూల ప్రాంతంలో గ్రామాల్లో విషజ్వరాలతో తల్లడిల్లుతున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, విషజ్వరాలతో బాధపడుతున్న ప్రజల్ని పట్టించుకోవట్లేదని, వెంటనే మారుమూల ప్రాంత గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఎమర్జెన్సీ గా పెట్టాలని అన్నారు. హాస్పిటల్‌లో డాక్టర్లు కూడా సక్రంగా లేకపోవడం వైద్యానికనఇ సంబంధించిన మందులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

# శ్రాణ మాసం చివరి శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు



*మోత్కూర్ ప్రభాతవార్త:*

శ్రావణ మసంలో వరలక్ష్మి వ్రతాలు చేసుకోవడం వల్ల మహిళలు మంగళప్రదంగా ఉండటతో పాటు ఇల్లు లక్ష్మి సౌభాగ్యవంతంగా ఉంటుందని వరలక్ష్మి వ్రతాలు నోముకుంటారు. శ్రావణమాసంలో చివరి శుక్రవారం కావడంతో శుక్రవారం పలువురు వరలక్ష్మి వ్రతాలు నోము, మహిళలకు వాయినాలు ఇచ్చారు.

# అండగా చేయూత పథకం

### -ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



పోలీస్ శాఖలో సిబ్బంది కోసం అమలు చేస్తున్న చేయూత పథకం వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నదని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సూర్యాపేట జిల్ల పోలీసు అడ్మినిస్ట్రేషన్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో ఆకాలంగా మృతిచెందారు. పోలీసు కుటుంబ సంక్షేమంలో భాగంగా శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు రూ.2లక్షల చెక్కును చేయూత పథకం ద్వారా జిల్లా పోలీసు కార్యాలయం నందు శుక్రవారం ఎసీపన అందజేశారు. ఈ చేయూత పథకానికి ప్రతి నెల విరాళాలు అందిస్తున్న జిల్లా సిబ్బందిని అభినందిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్ గౌడ్, ఏఓ మంజు భార్గవి, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, ఆర్ఎస్ఐ సాయిరాం పాల్గొన్నారు.

# జిపి కార్మికులకు పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి

*మఠంపల్లి ఆగష్టు 30 ప్రభాతవార్త*



గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్ చేశారు. మండల పరిదిలోని పెదవీడు గ్రామంలో గ్రామ పంచాయితీ కార్మికుల మండల కమిటి సమావేశం జిరగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ పనులు నిర్వహిస్తున ్న జిపి కార్మికులు చాలీ చాలని వేతనాలతో పని చేస్తూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వారి బ్రతుకులు మారతాయని కార్మికులు ఎంతగానో ఆశించారని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా ప్రతి నెల జీతాలు చెల్లించక పో గా 4 నెలలుగా జీతాలు రాక కారి ్మకులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమాలలో సి ఐటియు జిల్లా కమిటి సభ్యుడు షేక్ రన్‌మియా, భూక్య సైదానాయక్, మామిడి అంజయ ్య, గురవారెడ్డి, దేవానందం, ఇంటి రవి, సంతోష్, నాగలక్ష్మి, పాండునా యక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు



*ప్రభాతవార్త, సూర్యాపేట:*

శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాయంలో శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామునే శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అమనమవారికి అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీచక్రంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సంతోషిమాత ఉద్యపన వ్రతం నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం పోశారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని చీరలు రవికలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లిచుకున్నారు. ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారినీ ప్రత్యేక ఊయాలలో సవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వేళ వైభలక్ష్మి వ్రత నిర్వహించారు. డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ సతీమణి ప్రమీల దేవాలయంలో జరిగిన వరలక్ష్మి వ్రతం, ఉద్యాపన వరతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఆగష్టు 30 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పోలీసు అధికారులను సత్కరించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్స్ బసవయ్య, రంజిత్‌సింగ్ మరియు పాలన విభాగంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ అలీలను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఘనంగా సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించి పూర్తి ఆరోగ్యంతో నేడు పదవీ విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సమస్యలు తలెత్తినా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు మహిళ హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐలుగా మరియు ఒక కానిస్టేబుల్‌కు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి

**పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి, జిల్లా ఎస్పీ**

శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు మహిళ హెడ్ కానిస్టేబుళ్లు గోపమ్మ, ఉమారాణిలకు ఏఎస్ఐలుగా పదోన్నతి



మరియు కానిస్టేబుల్ సురేష్‌కు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ స్టార్ మరియు పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పనిచేసి ప్రజల యొక్క సమస్యలు అడిగి తెలుసుకోని బాధితులకు సరైన న్యాయం జరిగే విధంగా పనిచేయాలని అన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని దానిని పెంపొందే దిశగా పనిచేసి నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డిఎస్పీ రమేష్, ఏఓ శ్రీనివాస్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ డెలివరీ విషయంలో రాజీపడేది లేదు

**సెప్టెంబర్ 30 నాటికి వానకాలం, యాసంగి రెండు సీజన్ల**
**కస్టం మిల్లింగ్ రైస్ లక్ష్యాన్ని మిల్లర్లు పూర్తి చేయాలి**
**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిన సెప్టెంబర్ 30 లోపు గత వానాకాలం, యాసంగికి సంబంధించిన సిఎంఆర్ డెలివరీని రైస్ మిల్లర్లు పూర్తి చేసి తీరాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు. శుక్రవారం ఆయన జిల్లాలోని రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో





సిఎంఆర్‌పై సమావేశం నిర్వహించారు. మిల్లర్లు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వం నిర్ధేశించిన సిఎంఆర్ లక్ష్యం పూర్తవుతుందని అందువల్ల సిఎంఆర్ డెలివరీ విషయంలో మిల్లర్లు బాధ్యతగా పనిచేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితులలో ధాన్యం దుర్వినియోగమయ్యే పరిస్థితి తీసుకరావద్దని ప్రభుత్వం నుండి తీసుకున్న ధాన్యం మొత్తం తిరిగి ప్రభుత్వానికి చెల్లించే విధంగా మిల్లర్లు కృషి చేయాలని ఎవరైనా ధాన్యం విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు దృష్టికి వస్తే తమ దృష్టికి తీసుకరావాలని సిఎంఆర్ విషయాన్ని మిల్లర్లు ముఖ్యమైన అంశంగా తీసుకోవాలని జిల్లాకు ఎట్టి పరిస్థితులలో చెడ్డ పేరు తీసుకరావద్దని ఆయన కోరారు. అలాగే 2022-23 సంవత్సరానికి సంబంధించిన వేలం ధాన్యాన్ని సైతం టెండర్లు పొందిన మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలని ఈ విషయమై వచ్చే బుధవారం సమావేశం నిర్వహించ నున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. రానున్న సీజన్‌లో ధాన్యం సేకరణలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు సలహాలు, సూచనలను జిల్లా కలెక్టర్ కోరగా సన్న ధాన్యం 67 నుండి 60 శాతానికి తగ్గించాలని 15 రోజుల గడువును పెంచాలని కొత్త గన్ని బ్యాగులు ఇవ్వాలని ధాన్యం కొనుగోలు సెంటర్లలో ధాన్యం రకాల వారిగా వేరువేరుగా కొనుగోలు చేయాలని వింగ్స్ సాఫ్ట్‌వేర్‌ను సరళీకృతం చేయాలని మిల్లుల నుండి ధాన్యాన్ని వెంటనే తీసుకునేలా చర్యలు తీసుకోవాలని మిల్లర్లు కలెక్టర్ దృష్టికి తీసుకరాగా వారి సమస్యలన్నింటిని ప్రభుత్వానికి పంపిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంతకుముందు అదనపు కలెక్టర్ జె,శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏ సీజన్ ధాన్యాన్ని అదే సీజన్‌లో సిఎంఆర్ డెలివరీ చేయాలని ఆదేశించడం జరిగిందని గత వానాకాలం, యాసంగికి సంబంధించిన సిఎంఆర్ సెప్టెంబర్ 30 లోపు పూర్తి చేయాలన్నారు. వానకాలానికి సంబంధించిన 2 లక్షల పదహారు వేల మెట్రిక్ టన్నులకు గాను 1,62,000 మెట్రిక్ టన్నులు సిఎంఆర్‌ను మిల్లర్లు చెల్లించారని ఇంకా 54000 మెట్రిక్ టన్నులు చెల్లించాల్సి ఉందని యాసంగికి సంబంధించిన 2 లక్షల ఇరవై ఒక్క వేల మెట్రిక్ టన్నులకు గాను లక్ష ఇరవై ఐదు వేల మెట్రిక్ టన్నులు డెలివరీ చేశారని ఈ రెండు సీజన్లకు సంబంధించిన సిఎంఆర్‌ను వేగవంతం చేయాలని కోరారు. సిఎంఆర్ డెలివరీ విషయంలో పౌరసరఫరాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది నిరంతరం మిల్లులను సందర్శిస్తున్నారని తాము సైతం మిల్లర్లతో సమావేశం నిర్వహించి సిఎంఆర్ వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా క్వాలిటీ కంట్రోల్ ఏజిఎం డాక్టర్ రాఘవేంద్రసింగ్, ఎఫ్‌సిఐ మేనేజర్ శ్రీనివాసరావు, నల్గొండ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, నల్గొండ సెక్రటరీ భద్రాద్రి, మిర్యాలగూడ సెక్రటరీ బాబి, పౌరసరఫరాల, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది హాజరయ్యారు.

# ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**-సబ్ రిజిస్టర్ తహసిల్దార్ శాంతి లాల్**

*మోటకొండూర్,ప్రభాతవార్త ఆగస్టు 30:*

ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సబ్ రిజిస్టర్ తహసిల్దార్ శాంతి లాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బిఎల్వోలతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. మరణించిన వారి ఓటును తొలగించడాఇకి మరణ ధృవీకరణ పత్రం జత చేయాలన్నారు. తొలగించే క్రమంలో జాగ్రత్తగా ఒక క్రమం ప్రకారం చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ పకడ్బందీగా జాబితా రూపందించాలని అన్నారు. అదేవిధంగా నూతనంగా 18 సంవత్సరాలు చేరిన వారికి ఓటరుగా చేర్చాలని దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. బిఎల్ఓలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ గౌతమ్, బిఎల్‌వోలు అనురాధ, రాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## వరద కాలువ ద్వారా చెరువులు,కుంటలు నింపేందుకు ప్రత్యేక చర్యలు

**-నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డి**

*మిర్యాలగూడ, అగస్టు 30 ప్రభాతవార్త*



వరద కాలువ, డి-40 కాలువల ద్వారా మాడ్గులపల్లి మండల పరిధిలోని చెరు వులు, కుంటలు నింపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నల్ల గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్య కర్తలు, రైతులతో మాట్లాడారు. వరదకాలువకు ప్రస్తుతం రెండు మోటర్లతో నీటిని లిఫ్ట్ చేస్తున్నారని, మరో మోటర్‌తో హైద్రాబాద్ అవసరాలకు నీటిని లిఫ్ట్ చేస్తున్నారన్నారు. రెండు మూడు రోజులలో మరో మోటర్‌ను నడిపించి వరదకాలువ నీటి ప్రవాహాన్ని పెంచి వరదకాలువ పరిధిలోఉన్నటువంటి అనది ,కార తూములను మూసివేసి నీటిపారుదలశాఖ అధికారుల ప్రత్యేక పర్య వేక్షణలో వరదకాలువ చివరి చెరువులను నింపేందుకు యుద్ధప్రతి పాదికన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధితశాఖ ఎస్ఈని అదేశించి నట్లు తెలిపారు. చెరువులు నింపే విషయంలో రైతులు అందోళన చేయ కుండా నీటిపారుదల అధికారులను సమ న్వయం చేసుకొని చెరువులు కుంటలు నింపే వరకు ఎక్కడి రైతులు అక్కడ స్వీయ పర్యవేక్షణ చేయా లన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 2లక్షల రుణమాఫీ పొందని రైతులు అందోళణ పడ కుండా తమ ఇంటింటి సర్వేకు వచ్చే వ్యవసాయా ధికారులకు సహకరించాలన్నారు. అర్హులైన రైతలందరికి రుణాలను మాఫీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి పుల్లెంల సైదులు, డిసిసి ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, పుల్లెంలనర్సింహ్మా, కట్టా సిద్దార్థరెడ్డి, వెంకట్‌రెడ్డి, బక్కయ్య, జానయ్య, యాదగిరిపాల్గొన్నారు.

## శ్రీశైలం జలశయానికి కొనసాగుతున్న వరద నీరు

*మొదటి పేజి తరువాయి*

ఇన్ ఫ్లో : 3,29,203 క్యూసెక్కులుఔట్ ఫ్లో : 3,48,024 క్యూసెక్కులు పూర్తిస్థాయి నీటి మట్టం 885.00 అడుగులుప్రస్తుతం : 884.70 అడుగులు పూర్తిస్థాయి నీటి నిల్వ : 215.8070 టిఎంసిలు ప్రస్తుతం : 213.8800 టిఎంసిలు కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

## సమస్యల వలయంలో గిరిజన గురుకుల పాఠశాల

**-విద్యార్థులకు త్రుటిలో తప్పిన విద్యుత్ ప్రమాదం**
**-తల్లిదండ్రులకు గోప్యంగా ఉంచిన సిబ్బంది**
**-సుమారు మూడు నెలలు గడుస్తున్నప్పటికి సిలబస్ ప్రారంభించని టీచర్స్**

*తుంగతుర్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*




మండల కేంద్రంలోని అన్నారం ఎక్స్‌రోడ్డు సమీపంలో ఉన్న గిరి జన గురు కుల పాఠశాల సరైన వసతులు లేక పాఠశాలలో ఉన్న సుమారు 600మంది విద్యార్థులు చదువు కుంటు న్నటు వంటి గురు కుల పాఠశాలలో త్రుటిలో విద్యుత్‌షాక్ నుండి తప్పిన ప్రమాదంలో వరుసగా గురుకులాలో జరుగుతున్నటు వంటి ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని సమస్యలను వెతికి తీసి చక్కదిద్దుకోవడం దురదృష్టవశాత్తుగా తల్లిదండ్రులు భావిస్తున్నారు. ప్రమాదవశాత్తు ఇద్దరు విద్యార్థులకు సుమారు మూడు గంటల సమయంలో బాత్రూంలో వద్ద షాకు గురై ఉన్నటు వంటి విద్యార్థులను గోప్యంగా ఆసుపత్రికి తరిలిస్తున్న సమయంలో విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వచ్చి సిబ్బందిని అడగగా కిడ్ని నొప్పిగా చిత్రీకరించి హాస్పిటల్‌కు తరలించడం జరిగింది. మినరల్ వాటర్ నెలరోజులుగా సమస్య ఉన్నప్పటికీ త్రాగునీరు కోసం వనరులు లేకపోవడంతో అక్కడ ఉన్నటువంటి వాటర్‌ని తాగడం ఇబ్బందిగా ఉందని విద్యార్థులు వ్యక్తం చేశారు. అలాగే సుమారు పాఠ శాలలు ప్రారంభించి మూడు నెలలు అవుతున్నప్పటికి కొన్ని సబ్జెక్టులు చెప్ప కుండానే పరీక్షలు నిర్వహించినట్లు విద్యార్థులు తెలిపారు. ఇకనైనా అధి కారులు స్పందించి కనీస వసతులు కల్పించాలని విద్యార్థులు కోరు కుంటున్నారు.